# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

బుధవారం 6, సెప్టెంబర్ 2023 | 16 పేజీలు




## తాత్విక దృక్పథాన్ని ప్రపంచానికి అందించిన సర్వేపల్లి

ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన మంత్రి జగదీశ్వర్‌రెడ్డి



16లో...



## కేంద్ర ఎన్నికల కమిటీలో

# ఉత్తమ్‌కు చోటు

- సముచిత ప్రాధాన్యత కల్పించిన పార్టీ
- ఉత్తమ్‌ను ప్రసన్నం చేసుకుంటున్న ఆశావహులు
- హర్షం వ్యక్తం చేస్తున్న పార్టీ శ్రేణులు

వివరాలు 2లో..

ప్రభాతవార్త, సూర్యాపేట : పార్టీలో సీనియర్ నాయకులు. ముక్కుసూటి మనిషి. విద్యావంతుడు, ప్రజా సేవ చేయాలనే తలంపుతో రాష్ట్రపతి భవన్‌లో అత్యున్నత ఉద్యోగానికి రాజీనామా చేసి రాజకీయ రంగ ప్రవేశం చేశారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపిగా గెలిచారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో గృహనిర్మాణ శాఖ మంత్రిగా పనిచేశారు. 1994లో రాజకీయ రంగ ప్రవేశం చేసి మొదటిసారిగా కోదాడ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా కాంగ్రెస్ తరపున పోటీ చేశారు. తొలి ప్రయత్నంలో ఓటమి పాలైనప్పటికీ ఆ తరువాత కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో విజయాలు సాధిస్తూ పార్టీలో తనదైన ముద్ర వేసుకున్నారు. పార్టీని నమ్ముకున్న వారికి అండగా ఉంటూ ధైర్యం చెబుతూ తనదైన శైలిలో కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు.





## ఆ 'ఓపి'కి

# ఇక చెల్లు చీటి ..

- ఆస్పత్రుల్లో సరికొత్త అవుట్ పేషెంట్ విధానం
- వైద్యశాఖ వినూత్న కార్యాచరణ

నల్లగొండటౌన్ ప్రభాతవార్త : అవుట్ పేషెంట్ (ఓపి) చీటి ..వైద్యం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లేవారు ఇది తీసుకోవడం తప్పనిసరిగా ఉండేది. దశాబ్దాలుగా అమలవుతున్న ఈ విధానానికి ఇక కాలం చెల్లింది. దీని స్థానంలో ఆధునిక సాంకేతికతను అనుసంధానం చేసి కొత్తగా ఆన్‌లైన్ ఓపి విధానానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ శ్రీకారం చుట్టింది. ఈ విధానాన్ని రాష్ట్ర వైద్య విధానపరిషత్ ఆస్పత్రుల్లో అమలులోకి తెచ్చింది. ఇతర దవాఖానాలకు విస్తరించనుంది.

2లో...

## మూసీ నది ముప్పు నుండి కాపాడండి



16లో...

- ఆలేరు హస్తం శ్రేణుల్లో ఉత్కంఠ
- మరో వారంలో విడుదల కానున్న జాబితా

## స్క్రీనింగ్‌కు వెళ్లే

# ఆ ముగ్గురు ఎవరు?



గుండాల ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల మొదటి జాబితా మరో వారంలో విడుదలయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీ తరపున ఆలేరు నియోజకవర్గంలో 17 మంది పోటీలో ఉన్నప్పటికీ దరఖాస్తు చేసిన వారిలో ఎవరికి టికెట్ వరిస్తుందనేది ప్రధానంగా చర్చకు దారితీస్తోంది. అయితే దరఖాస్తులలో నియోజకర్గం నుంచి మూడింటిని స్క్రీనింగ్ కమిటీకి పంపించి ఒక్కరిని ఎంపిక చేస్తారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కొంత మంది ఆశావహకులకు సీనియర్లు టికెట్ విషయంలో మాట ఇచ్చినట్లు పార్టీ వర్గాల్లో చర్చలు నడుస్తున్నాయి.

2లో...

# కాంగ్రెస్‌లో ఫ్యామిలీ ప్యాక్..

### ఒకే కుటుంబానికి రెండు టికెట్లు - కదనోత్సాహంలో అగ్రనేతలు



2లో...

నల్లగొండటౌన్ ప్రభాతవార్త : తెలంగాణలో వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో అధికారం సాధించాలని కాంగ్రెస్ పార్టీ కృతనిశ్చయంతో ఉంది. పొరుగు రాష్ట్రంలో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఈ నేపద్యంలో తెలంగాణలోను ఇదే విజయాన్ని రీపీట్ చేయాలని భావిస్తోంది. తెలంగాణ కాంగ్రెస్‌లో అగ్రనేతలంతా తమ మధ్య విభేదాలు వీడి ఐకమత్యంగా కదనోత్సాహం కనబరుస్తున్నారు. మరోవైపు వివిధ పార్టీల్లోని కీలక నేతలు పార్టీలో చేరుతున్నారు. దీంతో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## నాణ్యత భద్రత విశ్వసనీయతపై అవగాహన కార్యక్రమం

వస్తువుల కొనుగోలు విషయంలో నాణ్యతకు నిదర్శనం : జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్



16లో...

# కేంద్ర ఎన్నికల కమిటీలో ఉత్తమ్‌కు చోటు

మొదటి పేజీ తరువాయి

ప్రజా సమస్యల పరిష్కారానికి, పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల్లో పాల్గొంటూ పార్టీ శ్రేణులను ప్రోత్సహిస్తూ ముందుకు సాగుతున్నారు మాజీ టిపిసిసి అధ్యక్షులు, నల్లగొండ పార్లమెంట్ సభ్యులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి. గత నెలలో సోషల్ మీడియాలో ఉత్తమ్ పార్టీ మారుతున్నట్లు ప్రచారం జరిగింది. పార్టీ కేడర్‌తో ఆయనతో కూడా ఈ విషయమై చర్చించినట్లు ప్రచారం చేశారు. ఈ క్రమంలో పార్టీ కేడర్ కొంత గందరగోళానికి గురైంది. దీంతో ఉత్తమ్ కూడా తప్పుడు ప్రచారానికి కారణాలను పత్రికా ప్రకటన ద్వారా తెలియపరచి జరుగుతున్న తప్పుడు ప్రచారానికి తెర దించిన సంగతి తెలిసిందే. ఆ తరువాత వెంటనే పార్టీ అధిష్టానం ఉత్తమ్‌కు రాష్ట్ర ఎన్నికల స్క్రీనింగ్ కమిటీలో చోటు కల్పించారు. ఈ క్రమంలో పార్టీ శ్రేణులకు మరింత బలం చేకూరింది. ఉత్తమ్ పార్టీ మారుతున్నారంటూ వస్తున్న వార్తలు అవాస్తవమని నిర్ధారణకు వచ్చారు. ఆ తరువాత కోదాడ నుండి ఆయన సతీమణి నలమాద పద్మావతిరెడ్డి హుజూర్‌నగర్ నుండి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి టిక్కెట్లు ఆశిస్తూ ధరఖాస్తులు చేసుకున్నారు. రెండు నియోజకవర్గాల్లో ప్రచారం కూడా ప్రారంభించారు. ఈ ప్రచారం పార్టీ కేడర్‌లో జోష్‌ను నింపింది. ఒకే కుటుంబంలో రెండు టిక్కెట్లు ఇస్తారా అనే విషయమై చర్చ జరుగుతున్న నేపథ్యంలో పార్టీ డిక్లరేషన్ ప్రకారం రెండు టిక్కెట్లపై వచ్చిన సందేహాలు అనుమానాలు కూడా పటా పంచలయ్యాయి. ఆశావహుల ధరఖాస్తుల పరిశీలన ఒక వైపు కొనసాగుతుంది. ఈ మేరకు రాష్ట్ర కాంగ్రెస్, ఎన్నికల స్క్రీనింగ్ కమిటీ రెండు దఫాలుగా సమావేశమై టిక్కెట ఖరారుపై చర్చించారు. ప్రతి నియోజకవర్గం నుండి ఇరువురు లేదా ముగ్గురి పేర్లను ఖరారు చేసి జాబితాను కేంద్ర ఎన్నికల కమిటీకి పంపాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ కే ంద్ర ఎన్నికల కమిటీలో కూడా నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి చోటు కల్పించడంతో ఎఐసిసి పెద్దలకు ఆయన పట్ల ఉన్న నమ్మకం, విశ్వాసం అర్ధమవుతుంది. తప్పుడు ప్రచారం చేస్తున్న వారి నోళ్లకు తాళం పడ్డట్లు అయింది. తెలంగాణ నుండి ఉత్తమ్‌కు సెంట్రల్ ఎలక్షన్ కమిటీలో స్థానం కల్పించడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పలు చోట్ల స్వీట్లు కూడా పంపిణీ చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో మంగళవారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. అంతే కాకుండా టిక్కెట్లు ఆశించే ఆశావహులు కూడా ఉత్తమ్‌ను ప్రసన్నం చేసుకునే పనిలో ఉన్నారు. ఆయనను కలిసి అభినందనలు తెలపడంతో పాటు టిక్కెట్లు వచ్చేలా సిపారసు చేయాలని కోరుతున్నట్లు సమాచారం. దక్షిణ భారతదేశం నుండి పార్టీ జాతీయ రాజకీయాల్లో ఎఐసిసి పెద్దలు ఆయనకు తగిన ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు భవిష్యత్‌లో ఆయన సేవలను జాతీయ స్థాయిలో కూడా ఉపయోగించుకోనున్నారు. కేంద్ర స్థాయిలో ఉత్తమ్‌కు పార్టీ అగ్రనాయకులతో మంచి పరిచయాలు ఉన్నాయి. అదే విధంగా మొదటి నుండి గాంధీ కుటుంబంతో మంచి సంబంధాలు ఉన్నాయి. 1994లో రాష్ట్రపతి భవన్‌లో అత్యున్నత ఉద్యోగం చేస్తూ రాజీనామా చేసి రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుండి పార్టీ ఫిరాయించకుండా ఎన్ని కష్టాలు ఎదురైనా నష్టాలు వచ్చినా గెలిచినా, ఓడినా కాంగ్రెస్ పార్టీనే నమ్ముకుని ఉన్నారు. క్రియాశీలకంగా పనిచేశారు. ఈ క్రమంలోనే ఎఐసిసి ఉత్తమ్‌కు సముచిత ప్రాధాన్యత కల్పించినట్లు పార్టీ నాయుకలు అభిప్రాయపడుతున్నారు. దేశ వ్యాప్తంగా ఎంపి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ టిక్కెట్లు ఖరారు చేయు కమిటీలో ఉత్తమ్‌కు స్థానం కల్పించడం గమనించదగ్గ విషయం. ఆయన మంగళవారం ఢిల్లీ వెళ్లి కాంగ్రెస్ పెద్దలను కలిసి సెంట్రల్ ఎన్నికల కమిటీలో చోటు కల్పించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఇదిలా ఉండగా రాష్ట్రంలో కాంగ్రెస్‌కు అనుకూల పవనాలు వీస్తున్నాయని సర్వేలు అంచనా వేస్తున్న తరుణంలో ఢిల్లీ పెద్దలంతా తెలంగాణపై దృష్టిసారించారు. ముఖ్యమైన నాయకులంతా తెలంగాణకు రానున్నారు. రాష్ట్ర నాయకులను ప్రోత్సహిస్తూ ఎన్నికల్లో గెలుపొందేలా దిశానిర్దేశం చేయనున్నారు. ఈ నెల 16న హైద్రాబాద్‌లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ భేటీ కానుంది. 17న పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ నెల 18 నుండి రాష్ట్ర వ్యాప్తంగా సీడబ్ల్యుసీ సభ్యులు, పిసిసి అధ్యక్షులు, సీఎల్పీ నేతలు పర్యటించనున్నారు. కాంగ్రెస్ అధిష్టానం పెద్ద వ్యూహంతో ముందుకు సాగుతుందనడంలో ఏ మాత్రం సందేహం లేదు. ప్రధాన నాయకులంతా తెలంగాణపై దృష్టిపెట్టి సర్వశక్తులు ఒడ్డి పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. ఈ క్రమంలోనే హైద్రాబాద్ వేదికగా తొలిసారి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం నిర్వహించడంతో పాటు బహిరంగ సభ నాయకులంతా రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి ప్రజల్లో భరోసా కల్పించేలా హామీలు ఇవ్వనున్నారు. ఈ నెల 17న జరిగే హైద్రాబాద్ బహిరంగ సభలో డిక్లరేషన్ ప్రకటన చేయనున్నారు.

# స్క్రీనింగ్‌కు వెళ్లే ఆ ముగ్గురు ఎవరు?

మొదటి పేజీ తరువాయి

అయితే పార్టీ అధిష్టానం మాత్రమే సర్వేల ఆధారంగానే టికెట్టు కేటాయించనున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆశావహులు తమకే అవకాశం దక్కుతుందన్న ధీమా వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు నిర్వహించిన సర్వేల, ఇతర నివేదికల ఆధారంగా క్యాండిడేట్ల వివరాలు సేకరించిన ఆ పార్టీ అధిష్టానం పోటీ చేయడానికి ఆసక్తి ఉన్నవారి నుంచి ఇటీవల దరఖాస్తులు స్వీకరించింది. నియోజకవర్గంలో అర్జీ పెట్టుకున్న వారి వివరాలు, సర్వేలు క్రోడీకరించి తుది జాబితాలను రూపొందిస్తున్నట్లు సమాచారం. ప్రతి నియోజకవర్గం నుంచి ముగ్గురు పేర్లు ఫైనల్ చేస్తున్నట్లు పార్టీ వర్గాలు, పలువురు నాయకులు చర్చించుకుంటున్నట్లు సమాచారం. కాగా ఆలేరు హస్తంలో అందరూ ఎమ్మెల్యే అభ్యర్థులే.. కాంగ్రెస్ మహాసముద్రం లాంటి పార్టీ అని, అందులో సీఎం క్యాండెంట్లు ఎక్కువని, ప్రతిపక్షాలతో పాటు ప్రజల్లోనూ చర్చ జరగడం కామన్. కానీ ఈసారి ఎన్నికల జాతరకు ఎమ్మెల్యేల క్యాండెంట్ల ఎంపికనే తెర లేపిందని చెప్పాలి. ఇందుకు కారణంగా ఇటీవల కర్ణాటక ఎన్నికల ఫలితాలు, దీంతో ఒక్కసారిగా తెలంగాణలోనూ మునుపెన్నడూ లేనంత జోష్ వచ్చింది. కాగా నియోజకవర్గంలో పార్టీ టిక్కెట్ కోసం బీర్ల ఐలయ్య, బండ్రు శోభారాణి, బోరెడ్డి అయోధ్యరెడ్డి, జనగాం ఉపేందర్‌రెడ్డి, డాక్టర్ కుడుదుల నగేష్, కల్లూరి రాంచంద్రారెడ్డి, పంచా వీరారెడ్డి, శంకర్ నాయక్, కె.వెంకటేశ్వరరాజు, గంధమల్ల అశోక్, కానుగు బాలరాజు, కొంతం మోహన్‌రెడ్డి, మోకుమధుసూదన్ రెడ్డి, గుడిపాటి మధుసూదన్ రెడ్డి, అండెం సంజీవరెడ్డి, ఎల్లంల సంజీవరెడ్డి, నీలం పద్మలు పార్టీ టిక్కెట్ కోసం దరఖాస్తులు చేసుకున్నారు. కాగా ప్రధానంగా పోటీ ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి బీర్ల ఐలయ్య, కల్లూరి రామచంద్రారెడ్డి, అండెం సంజీవరెడ్డి, బూరెడ్డి అయోధ్యరెడ్డిల మధ్య ప్రధాన పోటీ నెలకొంది.

# ఆ 'ఓపి'కి ఇక చెల్లు చీటి

మొదటి పేజీ తరువాయి

ఈ విధానంలో ప్రభుత్వ ఆస్పత్రిలో రోగి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఆధార్ అనుసంధానంతో వైద్య సేవలు అందిస్తున్నారు.

**ఇంతవరకు ఉన్న విధానం...**

సాధారణంగా చికిత్స కోసం ఎవరైనా ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చినపుడు ఓపి చీటి తీసుకోవలసి ఉంటుంది. అందులో చూపించిన మేరకు రోగి ఆరోగ్య సమస్య ఆధారంగా సంబంధిత విభాగాలలో వైద్య సేవలు అందుతాయి. ఇవన్నీ మాన్యువల్‌గానే జరుగుతాయి. రోగికి సంబందించిన వివరాలు, ఆరోగ్య సమస్య, సిఫార్సు చేసిన వైద్యపరీక్షలు, తర్వాత రావాల్సిన సమయం , వైద్యం, ఆరోగ్య సమాచారం కాగితాల్లోనే ఉంటుంది. ఆస్పత్రికి వచ్చిన ప్రతిసారీ దీన్ని తీసుకువస్తే దాని ఆధారంగా వైద్యం అందుతుంది. రికార్డు తీసుకురాకున్నా లేదా పోయినా మళ్లీ ఓపి తీసుకొని వైద్య సేవలు పొందాల్సి ఉంటుంది.

**కొత్త విధానంలో..**

మొదటిసారి ఆస్పత్రికి వైద్యానికి వచ్చిన వ్యక్తి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. ఒకసారి నమోదు చేసుకున్న తర్వాత రోగికి సంబంధించి ఒక సిఆర్ నెంబర్ జనరేట్ అవుతుంది. ఆ వ్యక్తి ఎపుడు ఆస్పత్రికి వచ్చినా ఈ నెంబర్ ద్వారా వైద్యసేవలు అందుతాయి. రోగికి సంబంధించిన వివరాలన్నీ ఆన్‌లైన్‌లో ఉంటాయి. ఆ వ్యక్తి తర్వాత ఆస్పత్రికి వస్తే ఆధార్ లేదా సిఆర్ నెంబర్ నమోదు చేస్తే రోగికి సంబంధించిన పూర్తి రికార్డు వైద్యులకు అందుబాటులోకి వస్తుంది. దీంతో ఆ వ్యక్తి గతంలో ఎలాంటి సమస్యతో వచ్చారు. ఎవరు చికిత్స చేశారు. ఎలాంటి చికిత్స అందించారు వంటి వివరాలు స్పష్టంగా తెలుస్తాయి. తదుపరి ఎలాంటి వైద్యం అందించాలనే అంశంలో వైద్యుడికి స్పష్టత వస్తుంది. వేరే ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లినా ఈ వివరాలన్నీ అందుబాటులో ఉండటం వల్ల చికిత్స సులువు అవుతుంది. రోగి వేలిముద్రతో కూడా వివరాలు అందుబాటులోకి వస్తున్నాయి. రెండవసారి ఆస్పత్రికి వచ్చినపుడు ఆధార్ సంఖ్య నమోదు చేసి ఆన్‌లైన్ ఓపి ఇస్తారు. ఈ-సుశ్రుత్ హాస్పటల్ మేనేజ్‌మెంట్ ఇన్‌ఫర్మేషన్ సిస్టంలో వైద్య రికార్డులు అన్నీ అనుసంధానమై ఉంటాయి. ఆస్పత్రుల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కంప్యూటర్‌ల ద్వారా ఓపి వివరాలు నమోదు చేస్తున్నారు.

**ప్రయోజనాలెన్నో..**

ఇక మాన్యువల్ రికార్డులతో పని ఉండదు. ఎవరైనా రెండవసారి ఆస్పత్రికి వచ్చినపుడు జాప్యం లేకుండా వైద్య సేవలు అందుతాయి. చికిత్స, వైద్యం,

మందుల వివరాలను ఎపుడు కావాలన్నా పరిశీలించుకోవచ్చు. ఏ ప్రభుత్వ ఆస్పత్రిలోనైనా ఈ రికార్డు అందుబాటులో ఉంటుంది. ఒకసారివివరాలు నమోదు చేసుకుంటే ఇక ప్రతిసారీ నమోదు చేసుకోవలసిన అవసరం ఉండదు. ఈ-సుశ్రుత్ యాప్‌లో వివరాలు ఉండటంతో వైద్యులు ఎలాంటి చికిత్స అందిస్తున్నారు అనేది ఆస్పత్రి సూపరిండెంట్, ఇతర ఉన్నత వైద్యులు పర్యవేక్షించేందుకు అవకాశం ఉంటుంది.

**రద్దీ తగ్గించడంపై దృష్టి సారించాం..**

రాష్ట్రంలోని జిల్లా ఆస్పత్రుల్లో ఆన్‌లైన్ ఓపి విధానం అమలు చేస్తున్నట్లు డిఎంహెచ్‌ఓ కొండల్‌రావు తెలిపారు. వైద్య విధానపరిషత్ పరిదిలో ఇతర ఆస్పత్రుల్లో కూడా ఈ సేవలు విస్తరిస్తున్నట్లు తెలిపారు. ఆన్‌లైన్ రికార్డుతో సత్వరం మెరుగైన సేవలు అందించేందుకు మార్గం సుగమం అవుతుంది. మొదటి సారి నమోదు సమయంలో ఓపి వద్ద కొంత రద్దీగా ఉంటుంది. ఈ రద్దీని తగ్గించడంపై దృష్టి సారించాం అని వెల్లడించారు.

# కాంగ్రెస్‌లో ఫ్యామిలీ ప్యాక్..

మొదటి పేజీ తరువాయి

ఇప్పటికే వచ్చే ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల నుండి టికెట్ల కోసం దరఖాస్తులు ఆహ్వానించగా 119 అసెంబ్లీ స్థానాలకు ఏకంగా 1000కి పైగా వచ్చాయి. పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నుంచి మిగతా నేతలతా దరఖాస్తు చేసుకున్నారు. ప్రస్తుతం ఈ దరఖాస్తులను పరిశీలిస్తున్నారు. సెప్టెంబర్ మొదటివారంలో జాబితాను విడుదల చేస్తారని చెబుతున్నారు. తొలి విడతగా విడుదల చేసే జాబితాలో 35, 40 మంది సభ్యులు ఉంటారని అంటున్నారు. కాగా కొన్ని నియోజకవర్గాల్లో తమకు ఫ్యామిలీ ప్యాక్ కావాలని నేతలు కోరుతున్నారని సమాచారం. అంటే ఒకే ఫ్యామిలి నుంచి రెండు టికెట్లు కావాలని కోరుతున్నారు. పిసిసి మాజీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తనకు, తన సతీమణికి హుజూర్‌నగర్, కోదాడ సీట్లు కావాలని దరఖాస్తు చేసుకున్నారు. అలాగే ములుగు ఎమ్మెల్యే సీతక్క, ఆమె కుమారుడు సూర్యం, ములుగు, పినపాక టీకెట్లను ఆశిస్తున్నారు. ఇక సీనియర్‌నేత, మాజీ మంత్రి జానారెడ్డి కుమారులు ..రఘువీర్‌రెడ్డి, జైవీర్‌రెడ్డిలు నాగార్జునసాగర్,మిర్యాలగూడ అసెంబ్లీ స్థానాలు కావాలని కోరుతున్నారు. అలాగే మాజీ డిప్యూటి సిఎం దామోదర్ రాజనర్సింహ తనకు ఆంథోల్ టికెట్‌తోపాటు తన కుమార్తె త్రిశాల్‌కు పార్లమెంట్ సీటు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే సికింద్రాబాద్ మాజీ ఎంపి అంజన్‌కుమార్‌యాదవ్ సైతం తన కుమారుడికి ముషీరాబాద్ అసెంబ్లీ సీటును కేటాయించడంతోపాటు తనకు సికింద్రాబాద్ ఎంపి సీటు ఇవ్వాలని కోరుతున్నారు. అలాగే మాజీ మంత్రి బలరాంనాయక్ వరంగల్ ఎంపీ సీటుకు, ఆయన కుమారుడు సాయిరాంనాయక్ ఇల్లెందు అసెంబ్లీ సీటును ఆశిస్తున్నారు. వీరి బాటలోనే మాజీ మంత్రి కొండా సురేఖ తనతోపాటు తన భర్తకు, అలాగే మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య తనతో పాటు తన కోడలు వైశాలికి టికెట్లు ఆశిస్తున్నారని చెపుతున్నారు. ఇలా కుటుంబంలో రెండు టికెట్లు ఆశిస్తున్నవారంతా సీనియర్ నేతలు కావడం, అధిష్టానానికి సన్నిహితులు కావడంతో వీరి సీట్ల విషయంలో పిసిసికి ఏం చేయాలో పాలుపోవడం లేదని అంటున్నారు. అయితే రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో తీసుకున్న డిక్లరేషన్ ప్రకారం ఒక కుటుంబంలో ఒక వ్యక్తికే సీటు ఇవ్వాలని నిర్ణయించారని, ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌ను ఉటంకిస్తున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో కుటుంబంలో ఎవరో ఒకరికే టికెట్ అంటూ పిసిసి తేల్చి చెపుతున్నట్లు తెలుస్తోంది. వన్ ఫ్యామిలీ, వన్ టికెట్ అంటూ కొత్త ఫార్ములాను తెరపైకి తెస్తోందని అంటున్నారు. అయితే నేతలు మాత్రం పట్టు వీడకుండా తమ ప్రయత్నాలు తాము చేసుకుంటున్నారు. మరి కాంగ్రెస్ అధిష్టానం ఈ నేతలు కోరినట్లు ఫ్యామిలీ ప్యాక్‌కు అంగీకరిస్తుందో, లేదో వేచి చూడాల్సిందే..

# విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టిన స్కూల్ బస్సు

- అదృష్టవశాత్తు తప్పిన పెను ప్రమాదం
- విచారణ చేస్తున్న పోలీసు, విద్యుత్ అధికారులు
- పాఠశాల యాజమాన్యంపై చర్యకు డిమాండ్




**రాజాపేట ప్రభాతవార్త :** రాజాపేటలోని మాంటిసోరి హై స్కూల్ బస్సు మంగళవారం సాయంత్రం రేణిగుంట గ్రామంలో కరెంటు పోల్‌కు ఢీ కొట్టింది. ఆ సమయంలో 25 మందికి పైగా విద్యార్థులు బస్సులో ఉన్నారు. అదృష్టవశాత్తు భారీ ప్రమాదం తప్పి పిల్లలకు ఎలాంటి అపాయం జరగలేదు. కరెంటు పోలు విరిగిపోయింది. డ్రైవర్ అజాగ్రత్త, ఫిట్నెస్ లేకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని పలువురు భావిస్తున్నారు. యాజమాన్యం ఎన్నిసార్లు మొత్తుకున్నా పట్టించుకోకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా విద్యాధికారి ఆర్డిఓ నిర్లక్ష్యం వల్లే ఈ సంఘటన నెలకొందని విమర్శిస్తున్నారు. ఈ సంఘటనపై పోలీసు విద్యుత్ శాఖ అధికారులు విచారణ చేపడుతున్నారు. విద్యుత్ శాఖ అధికారులు పాఠశాలకు వచ్చి తగు వివరాలు సేకరించారు. గత సంవత్సరం నుండి యాజమాన్యం ఇష్టం వచ్చిన రీతిలో ప్రవర్తిస్తూ విద్యార్థులకు, తల్లిదండ్రులకు అనేక ఇబ్బందులను పెడుతున్నప్పటికీ ఉన్నతాదికారులు పట్టించుకోకపోవడం పట్ల తల్లిదండ్రులు విమర్శిస్తున్నారు. ఫేక్ పేరెంట్స్ కమిటీ పేరెంట్స్ మీటింగులు ఏర్పాటు చేయకపోవడం అడ్డగోలు ఫీజు వసూలు, వ్యాపార కేంద్రంగా పాఠశాలను యాజమాన్యం మార్చి కేవలం ధనర్జన్య ధ్యేయంగా సాగుతున్నారని, కనీస వసతులు కూడా లేవని, అదేమిటి అని అడిగిన పేరెంట్స్‌పై యాజమాన్యం ప్రదర్శిస్తున్నారని అన్నారు. డీఈఓపై కూడా చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఏండ్ల తరబడి జెండా మోస్తున్న కార్యకర్తలను కాపాడుకుంటా

- పాలకపక్షాల ఎత్తులను చిత్తు చేద్దాం
- మునుగోడు టికెట్ కాంగ్రెస్ పార్టీకే
- ముఖ్య కార్యకర్తల సమావేశంలో చలమల్ల కృష్ణారెడ్డి

*మునుగోడు సెప్టెంబర్ 5 ప్రభాతవార్త*



ఏండ్ల తరబడి జెండా మోస్తున్న కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి అన్నారు. మ ండలంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సరైన నాయకత్వం లేక బలహీన పడ్డారని అన్నారు. సతికిలపడిన కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నియోజకవర్గవ్యాప్తంగా మండల కమిటీలను, బ్లాక్ కమిటీలను, యూత్ కమిటిలను, గ్రామ కమిటీలను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అనుమల రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు నియమించుకున్నామన్నారు. ఒక్కొక్క కమిటీలో 27 మందిని నియమించి కాంగ్రెస్ పార్టీ సైన్యాన్ని తయారు చేశామన్నారు. కమ్యూనిస్టులు మనతో కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ విషయంపై ఎలాంటి అపోహలు నమ్మవద్దన్నారు. అందరు సమిష్టిగా పనిచేస్తేకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయ మన్నారు. బిజెపి, బిఆర్ఎస్ రెండు ఒక గూటి పక్షులే అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏకకాలంలో రూ.2లక్షలు రుణమాఫీ చేస్తా మన్నారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురిగి నర్సింహ గౌడ్, ఉపాధ్యక్షుడు మేక ప్రదీప్‌గౌడ్, బ్లాక్ కాం గ్రెస్ అధ్యక్షుడు పాల్వాయి చెన్నారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నక్క వెంకన్న, బొమ్మగాని అనిల్, వా ్యసరాని దినేష్, పొలగోని సత ్యం, విష్ణువర్ధన్‌రెడ్డి, సైదులు, సత్తయ ్య, దేవేందర్, జనార్దన్, యాదయ్య, అంజయ్య, గ్రామ శాఖ అధ ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కబ్జాకు గురైన గ్రామ కంఠ భూమి

*గుర్రంపోడ్, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:*



గుర్రంపోడ్ మండల కేంద్రం పరిధిలో గల నడికుడ గ్రామంలో సర్వేనెంబర్ 395/1లో గల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైనది. దాదాపు 7 ఎకరాల 28 గుంటలు.నడికుడ గ్రామంలో దాదాపు 3,000పైగా జనాభా కలదు. గ్రామానికి అనుకూలంగా గ్రామ కంఠానికి సంబంధించిన భూమి 9ఎకరాల 28 గుంటలు 351/1 సర్వేనంబర్లు ఉంది. గ్రామ ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతూ ఇలా మాట్లాడుతున్నారు. ఈ భూమిలో పూర్వికులు కాలం నుండి ఎవ్వరు చనిపోయిన అట్టి ప్రదేశంలో దహన సంస్కారాలు చేసేవాళ్ళు కానీ భూమి రాను రాను కాలానుగతంగా కబ్జాకు గురవుతూ వచ్చింది దీంతో ఇప్పుడు కేవలం 2ఎకరాల భూమి మాత్రమే మిగిలింది. మా గ్రామంలో ఎవరైనా చనిపోయిన ఇందులోనే దహన సంస్కారాలు చేస్తూ వస్తున్నాం జనాభా ఎక్కువ ఉండడం వల్ల ఒకరిని పూడ్చిన ప్రదేశంలోనే మరొకరిని పూడ్చే పరిస్థితి నెలకొంది. క్రీడా మైదానంగాని నర్సరీ, పల్లె ప్రకృతి,వనాలు లాంటివి కార్యక్రమాలు చేయాలన్న సరైన భూమిలేక ఇబ్బందులు పడుతున్నారు. కావున మా యందు దయవుంచి కబ్జాకు గురైన 7ఎకరాల 28గుంటల భూమిని తిరిగి భూమిని చుట్టూ సర్వేయర్ ద్వారా హద్దులు ఏర్పాటు చేయగలరని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు. అదేవిధంగా ఎమ్మార్వో ఆఫీస్‌లో దరఖాస్తు ఇవ్వడం జరిగింది.

# ఆశ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి - సిఐటియు

*గరిడేపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త*



కాంట్రాక్టు పద్దతిలో పనిచేస్తున్న ఆశ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని సిఐటియు జిల్లా నాయకులు షేక్ యాకూబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని గరిడేపల్లిలో ఆశ వర్కర్లు మంగళవారం చేపట్టిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. నిధులు, నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చి 9సంవ త్సరాలు దాటినప్పటికి కాంట్రాక్టు వ్యవస్థ ను రద్దుచేసి వారందరికి ఉద్యోగ భద్రత కల్పించకపోవడం సరైంది కాదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే కాంట్రాక్టు వ్యవస్థను రద్దుచేసి సుప్రీం కోర్టు జివో ప్రకారం నెలకు 26వేల రూపాయలు అందిస్తామని చెప్పిన కెసిఆర్ అధికారంలోకి వచ్చి సంవత్సరాలు గడుస్తున్నప్పటికి అమలు చేయక పోవడం బాధాకరమన్నారు. ఆశ వర్కర్లకు వెంటనే ఉద్యోగ భద్రత కల్పించి 26వేల వేతనం అందించాలని, దీంతో పాటు హెల్త్ కార్డులు ఇవ్వాలని పిఎఫ్,ఇఎస్ఐ చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. వైద్య శాఖలో ఉన్న ఖాళిలను వెంటనే భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్య క్రమంలో ఉమా, ప్రమీల, భవాని, సుజాత, వెంకటరమణ, సుధ, లలిత, సైదమ్మ, సుగుణ, ఈశ్వరమ్మ, మంగమ్మ, చంద్రకళ, లక్ష్మమ్మ, నరసమ్మ, ధనలక్ష్మి, సావిత్రమ్మ తదితరులు పా ల్గొన్నారు.

# విద్యాబోధనతో విద్యార్థుల జీవితాల్లో వెలుగులు


*గరిడేపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త*



విద్యాబోధనతోనే విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నిండుతాయని, భావి తరాల భవిష్యత్తుకు పునాదులు ఉపాధ్యాయులు అందించే విద్యాబోధన ద్వారానే ఏర్పడు తాయని ఫాదర్ జోసెఫ్ జోసెఫ్‌లు అన్నారు. మండలం లోని పొనుగోడు సెయింట్ జోసెఫ్ పాఠశాలలో మంగళవారం జరిగిన ఉపా ధ్యాయ దినోత్సవం కార్యక్రమం లో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులను తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని అలాంటి వృత్తిని ఎంచుకుని ఉపాధ్యాయులుగా పనిచేస్తు సమసమాజ స్థాపనలో, విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దడంలో ఎనలేని సేవను అందిస్తున్నారని తెలిపారు. గురువు స్థానంలో ఉన్న వారందరు కనిపించే దైవంతో సమానమ న్నారు. తాము నేర్పిన విద్యతో ఎంతోమంది విద్యార్థులు ఉన్నతస్థానంలో నిలబెట్టిన ఘనత ఉపాధ్యాయులకే దక్కుతుందన్నారు. ఈసందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయులను సత్కరించి బహుమతులను అందచేశారు. ప్రిన్స్‌పాల్ అనూప ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జైమోల్, సుజిత, అరుణ, వీరస్వామి,జ్యోతి, ఉపేంద్రచారి, కిరణ్, జరీనా, ఝాన్సీ, మౌనిక, స్వాతి, మమత, లక్ష్మి, గురుస్వామి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నోముల భగత్‌ను ఎమ్మెల్యేగా మరోకసారి గెలిపించుకోవాలి

*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 5:*



నోముల భగత్‌ను ఎమ్మెల్యేగా మరోకసారి గెలిపించుకోవాలని మాల సామాజిక వర్గానికి చెందిన ముఖ్య నేతలంతా పిలుపునిచ్చారు. మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్నమల్ల సత్యం అధ్వర్యంలో మంగళవారం నాగార్జునసాగర్ నియోజకవర్గ స్థాయి మాల సామాజిక వర్గానికి చెందిన ముఖ్య నేతలంతా ఎమ్మెల్యే నోముల భగత్ వెంటే అంటూ తీర్మానించు కున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు అనేక రకాల సంక్షేమ పథకాలతో పాటు సముచిత గౌరవం దక్కాలంటే వచ్చే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ సైనికులుగా పని చేసి మనతో పాటు మన చుట్టూ ఉన్న వారందరిని కలుపుకొని నోముల భగత్‌ను ఎమ్మెల్యేగా మరోకసారి గెలిపించు కోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ కామెర్ల జానయ్య, మాల మహానాడు రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి జంగాల లక్ష్మమ్మ, జిల్లా అధ్యక్షుడు లకుమాల మధుబాబు, బైరం కృష్ణ, పురం వేణు, లకుమాల లింగయ్య, కామల్ల శేఖర్, సల్వాది నగేష్, కామల్ల రాములు, చింతమల్ల పాండురంగయ్య, బైరం శ్రీనివాస్, సామ వెంకటరాములు, మల్లేష్, మద్దురి శ్రీను, చింతమళ్ల రవి, బైరం నర్సింహా, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సిడబ్ల్యూసి ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు

*నాగార్జునసాగర్ సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:*



ఆజాద్ కా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా కేంద్ర జల మంత్రిత్వ శాఖ నేషనల్ డ్యాం స్టేట్ అథారిటీ సిడబ్ల్యూసి, ఇరిగేషన్ మరియు కాడ్ సంయుక్తముగా నాగార్జునసాగర్‌లో రెండు రోజులుగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక బిసి గురుకుల పాఠశాలలో విద్యార్థులకు చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. నీటి పరిరక్షణ దాని ఆవశ్యకత మొదలగు అంశాలపై విద్యార్థులలో, ప్రజలలో అవగాహన పెంచడానికి చిత్రలేఖన కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం నాడు నాగార్జునసాగర్‌లోని విజయ విహార్ సమావేశ మందిరంలో ఇదే విషయంలో సెమినార్ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ డైరక్టర్ ఆర్. తంగమని, కృష్ణానది, కోఆర్డినేటర్ సర్కిల్ డైరక్టర్ శ్రీనివాస్ బైరె, డైరక్టర్ రమేష్ కుమార్, సాగర్ డ్యాం ఎస్ఈ నాగేశ్వర్‌రావు, బిసి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రజనీకాంత్, ఈఈలు డిఎస్ ప్రసాద్,కార్తీక్, సిడబ్ల్యూసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం

**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** నాగార్జునసాగర్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల కళాశాల ఆధ్వర్యంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా బిసి గురుకుల ప్రిన్సిపల్ రజనీకాంత్ మాట్లాడుతూ సర్వే



పల్లి రాధాకృష్ణ టీచర్ల అందరికీ ఆదర్శ నీయులని, మహోన్నతుడని ప్రశంసించారు. రాధాకృష్ణ సేవలు అందించిన కళాశాలలో తాను చదువుకున్నందుకు గర్వ పడుతున్నాను అని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రవీంద్రచారి మాట్లాడుతూ గురుబ్రహ్మ గురు విష్ణు గురుదేవో మహేశ్వర: అని త్రిమూర్తుల రూపమే గురువు అని అన్నారు. ఆంగ్ల ఉపాధ్యాయుడు నరేష్ మాట్లాడుతూ రాధాకృష్ణ మహోన్నత వ్యక్తిత్వాన్ని కొనియాడి ఆయన అడుగుజాడలలో మనందరం నడిచి విజయ శిఖరాలను అధిరోహించాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

# సక్రునాయక్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే భగత్

**హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 5:** రోడ్డు ప్రమాదంలో ప్రమాదవశాత్తు గాయపడి నల్లగొండ ఐకాన్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న హాలియా పట్టణానికి చెందిన టీచర్ సక్రునాయక్‌ను ఎమ్మెల్యే నోముల భగత్ మంగళవారం పరామర్శించారు. ఈసందర్భంగా సక్రునాయక్ పరిస్థితి డాక్టర్లకు అడిగి తెలుసుకొని వారికి మెరుగైన వైద్యం అందించే విధంగా చూడాలని వైద్యులను కోరారు. ఆయన వెంట జిల్లా నాయకులు బిక్షానాయక్, మోహన్‌రావు తదితరులు ఉన్నారు.






# ఘనంగా గురు పూజోత్సవ వేడుకలు

*కోదాడ రూరల్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త*

తల్లిదండ్రులు జన్మనిస్తే గురువులు జీవితాన్నిస్తారని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మంగళవారం గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని సీసీరెడ్డి పాఠశాలలో చింతా చంద్రారెడ్డి వెంకట్రావమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, చింతా చంద్రారెడ్డి దంపతుల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో గురువుల పాత్ర ఉన్నతమైనదన్నారు. గురువులపై ప్రతి విద్యార్థిని అంకితభావంతో ఉండాలన్నారు. చదువులు చెప్పే వారు మాత్రమే గురువులు కాదని, సన్మార్గంలో నడిపించే ప్రతి ఒక్కరూ గురువులేనన్న విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైందన్నారు. విద్యార్థులు సమాజంలో ఉన్నత స్థాయిలో రాణించడానికి తల్లిదండ్రుల కృషి ఎంత ఉందో గురువుల కృషి కూడా అంతే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చింతా కవిత రాధారెడ్డి, ఎంఈవో సలీం షరీఫ్, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



**వాసవి క్లబ్ ఆధ్వర్యంలో:**

గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని కోదాడ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక కెఎస్ అపార్టుమెంట్‌లో గురు పూజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరశెట్టి నారాయణరావు, నకిరేకంటి సుధాకర్ రావులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి సేకు శ్రీనివాసరావు మాట్లాడుతూ విజ్ఞానజ్యోతి వెలుగులను నింపే మహనీయుడు ఉపాధ్యాయుడు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడి సతీష్, ఒరుగంటి పాండు, రంగా కోటేశ్వరరావు, గరిణె శ్రీధర్, గురునాథం, కె. వెంకటేశ్వర్లు, నాగమణి పురుషోత్తం, హుస్సేన్‌రావు, నరేందర్ పాల్గొన్నారు.

# కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

*కోదాడ రూరల్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త*

స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ మాట్లాడుతూ ప్రపంచ పరిణామాలను పరిస్థితులకు అన్వయించి భవిష్యత్ కాలానికి అనుగుణమైన నిర్ణయాలకు నాంది పలికే కర్త ఉపాధ్యాయుడని, పిల్లలకు ప్రాథమికంగా గుణగణాలు, పద్ధతుల లాంటివి తల్లిదండ్రుల నుండి లభించినప్పటికీ యోగ్యత వలన పౌరులుగా తీర్చిదిద్దేది విద్య మాత్రమేనని, అలాంటి విద్యనందించే గురుతర భాద్యత ఉపాధ్యాయుడిదేనని వివరించారు. కళాశాల అకాడమిక్ అడ్వయిజర్ పోతుగంటి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఏ స్థాయిలో ఉన్నాగానీ చిన్నప్పుడు చదువులు చెప్పిన గురువులను తాము గొప్ప స్థితిలో ఉంచడానికి కారణమైన ఉపాధ్యాయులను గుర్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల



అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్. నాగార్జునరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గాంధీ, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయాలి

*నడిగూడెం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త*



కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి ప్రభుత్వ పథకాలు వర్తించేలా చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ నాయకులు మంగళవారం తహసీల్దార్ నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్ మాట్లాడుతూ పదేళ్ల నుండి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయకపోవడంతో ధరఖాస్తులు చేసుకున్న వారు ఎదురు చూడాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలకు దూరమవుతున్నారన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందేందుకు ధరఖాస్తు చేసుకోవాలంటే రేషన్ కార్డు అడగడంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వసుత ఒదన్నారు. ప్రభుత్వం వెంటనే కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు రాంబాబు, అనిల్, రమేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# సర్వేపల్లి ఆశయాలు ఆదర్శం కావాలి

*నడిగూడెం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త*



స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో మంగళవారం జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ ఎం. వసంత, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రేణుకలు మాట్లాడుతూ వృత్తి విలువలను పెంపొందించాలని, సర్వేపల్లి ఆశయాలు ఆదర్శం కావాలన్నారు. విద్యార్థుల ఉన్నతికి నిరంతరం పాటుపడిన మహనీయుడు సర్వేపల్లి అన్నారు. ఉపాధ్యాయుడిగా వృత్తిని ప్రారంభించి దేశ రాష్ట్రపతి స్థాయికి ఎదిగారన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధ, స్వాతి, నిర్మల, రవికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గాయపడిన స్నేహితుడికి ఆర్థిక సహాయం

*మునగాల, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త*

మండల పరిధిలోని బరాఖత్‌గూడెం గ్రామానికి చెందిన మొలుగూరి వెంకటేశ్వర్లు గత రెండు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి ధీనస్థితిలో ఉన్నాడని తెలుసుకున్న తనతో పాటు 2000-01 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న స్నేహితులు రూ. 30 వేలు సమకూర్చి వారి వైద్య ఖర్చుల నిమిత్తం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు స్నేహితులు మాట్లాడతూ చిన్ననాటి స్నేహితుడు ఇలాంటి దుస్థితిలో ఉండటాన్ని చూసీ కన్నీటి పర్యంతమయ్యారు. వారి కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కర్యాక్రమంలో షేక్ జానీబాబా, సిరికొండ నాగేశ్వరరావు, చిర్రా గోపరాజు, అనంతుల శ్రీను, వల్లోజు ఉపేందర్, వీరబోయిన సింహాద్రి, పాలబిందెల ఆదినారాయణ, మహబూబ్‌ఆలీ, ముబీన్, లంజపల్లి అనిల్, జిల్లా నరేష్, గుడిపాటి కనకయ్య, గుడిపాటి రాంబాబు, శ్రీకాంత్, రాఘవేందర్‌రావు, దుర్గయ్య, వి.నరేష తదితరులు పాల్గొన్నారు.



# అభయాంజనేయస్వామి దేవాలయంలో అన్నదానం

*కోదాడ టౌన్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త*



పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో కొలువై ఉన్న అభయాంజనేయసా ్వమి ఆలయంలో మంగళవారం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండే స్వామి వారికి పంచామృతాభిషేకాలు, ఆకుపూజ, పుష్పాలంకరణ వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు కన్నుల పండుగగా నిర్వహించారు. దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు, అన్నదాతల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, కార్యదర్శి కోట తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, దాతలు రేపాల సాయి నిహారిక పుట్టిన రోజు సందర్భంగా తల్లిదండ్రులు రేపాల వెంకట బ్రహ్మోజి, రేపాల సరిత, నెలవారీ దాతలు, ఆలయ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, సత్యం, బ్యాటరీ చారి, వంశీకృష్ణ, ఒరుగంటి కృష్ణమూర్తి, వీరేపల్లి రామారావు, పెద్ది శేషు తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణ

*నడిగూడెం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త*



స్థానిక శ్రీ సాయి పబ్లిక్ స్కూల్‌లో ముందస్తుగా మంగళవారం నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకలు ఆకట్టుకున్నాయి. చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషధారణలో ఉట్లు కొట్టడం చూసేవారిని ఆకట్టుకున్నాయి. ఈ సంద ర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బుస్సా సులోచన మాట్లాడుతూ సంస్కృ తి సంప్రదాయాలు, పండుగలపై చిన్నారులకు అవగాహన కల్పించేందుకు ముందస్తు వేడుకలు నిర్వహించామన్నారు. విద్యార్థులు నిర్వహించిన కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

# అనుకున్న లక్ష్యాన్ని సాధించాలి

*నడిగూడెం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త*



మండలంలోని రత్నవరం గ్రామానికి చెందిన కాసాని యశ్వంత్‌గౌడ్ డాక్టర్ పట్టా పొందడంతో మంగళవారం జిఎన్‌సి విక్టరీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ వెంకట్‌గౌడ్ మాట్లాడుతూ అనుకున్న లక్ష్యాన్ని సాధించినప్పుడే అందరి మన్ననలు పొందవచ్చన్నారు. డాక్టర్లుగా ప్రజలకు సేవ చేసి పేరు ప్రతిష్టలు సంపాదించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాసాని శ్రీనివాసరావు, ఫౌండేషన్ సభ్యులు నందిగామ రామారావు, సీతారాములు, వెంకటేశ్వర్లు, లింగయ్య, వీరబాబు, గురుస్వామి, సాగర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బంగారు పతకాల బహుకరణ

*కోదాడ రూరల్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త*



స్థానిక కెఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా కెఆర్ఆర్ డిగ్రీ కళాశాల, గోల్డ్ మెడల్స్ డోనర్స్ కమిటీ వివిధ డిగ్రీ కోర్సుల్లో మెరిట్ సాధించిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గోల్డ్ మెడల్స్ డోనర్ ్స కమిటీ మెంబర్, కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ అర్వపల్లి శంకర్ విద్యార్థులకు మెడల్స్‌ను అందజేసి మాట్లాడుతూ కష్టపడే తత్వం ఉంటే ఏ రంగంలోనైనా విజయం సాధించవచ్చున్నారు. తల్లిదండ్రులు విద్యార్థులకు తమ భవిష్యత్ గురించి నమ్మకాన్ని ఇవ్వాలన్నారు. అదే విధంగా ప్రిన్సిపాల్ నాగు మాట్లాడుతూ మనం ఎంత ఎత్తుకు ఎదిగినా విద్య నేర్పించిన గురువులను గుర్తుంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో రైతు మృతి

*నాంపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త*



అనుమానాస్పద స్థితిలో రైతు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని టిపిగౌరారం గ్రామ శివారులో సోమవారం రాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని మల్లపురాజుపల్లి గ్రామాని కి చెందిన కడారి రమేష్(40) తన వ్యవసాయ భూమిలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య జయమ్మ ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కె. లచ్చిరెడ్డి తెలిపారు. మృతి చెందిన వ్యక్తి బోర్లా పడి ఉన్నాడని, కాలుకు చిన్నగాయం ఉందని, కొద్దిగా రక్తస్రావం జరిగిందని, ముక్కు నుండి సైతం రక్తం కారిందని, శరీరంపై ఎలాంటి గాయాలు కాలేదని, పోస్టుమార్టం నివేదిక వచ్చిన తరువాత మరణం ఎలా సంభవించింది అనే కోణంపై దర్యాప్తు చేస్తామని తెలిపారు.

## 8న డిండికి ఈటెల రాజేందర్ రాక

*డిండి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త*

ఈనెల 8వ తేదీన బిజెపి సీనియర్ నాయకులు, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేంద్ర, జాతీయ ప్రదాన కార్యదర్శి సునీల్‌బన్సల్ దేవరకొండ పర్యటనకు రానున్నట్లు, వారి పర్యటనను విజయవంతం చేయాలని దేవర కొండ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ ఎ.టి.కృష్ణ కోరారు.దేవరకొండ నియోజకవర్గంలో గల 309 బూత్‌ల నుంచి బిజెపి నాయకులు శక్తి కేంద్రం ఇన్చార్జులు, బూత్ అధ్యక్షులు,భూత్ కమిటీ సభ్యులతో అందరూ కలిసి ఐదువేలమందితో విజయవంతం చేయాలన్నారు. రాబోయే రోజుల్లో బిజెపి పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక

*గరిడేపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త*

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మండలం నుంచి 11 మంది ఉపాధ్యాయులు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. మంగళ వారం వీరు రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి చేతుల మీదుగా అవార్డులు అందు కున్నారు. మండలంలోని రాయినిగూడెం జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన హెడ్మాస్టర్ కె.కనకయ్య, ఉపాధ్యాయులు నెమ్మాది వెంకటేశ్వర్లు, పొనుగోడు జడ్‌పిహెచ్‌ఎస్‌కు చెందిన వై వెంకటేశ్వర్లు, వెలిదండ జడ్‌పిహెచ్‌ఎస్‌కు చెందిన కెవి సత్యనారాయణ, గడ్డిపల్లి జడ్‌పిహెచ్‌ఎస్‌కు చెందిన పి.నళిని, పిడమర్తి వీరబాబు, డి.రవికుమార్, రామలింగాచారి, ఎల్‌బినగర్ ప్రాథమిక పాఠశాలకు చెందిన వై.కృష్ణయ్య, గడ్డిపల్లికి చెందిన ప్రాథ మిక పాఠశాలకు చెందిన కె.సైదులు, పరెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాలకు చెందిన జి.సైదానాయక్‌లు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. ఉత్తమ ఉపాధ్యా యులుగా ఎంపికైన ఉపాధ్యాయులను మండల ఉపాధ్యాయ సంఘాల నాయకులు అభినందనలు తెలిపారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

*హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 5:*

హాలియా మున్సిపాలిటీలోని న్యూ కిడ్స్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల చైర్మన్ మనాది రవీందర్ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ తల్లితండ్రి తర్వాత అంతటి స్థానం గురువులదేనని, విద్యార్థుల భావి జీవితాన్ని ఉత్తమంగా తీర్చిదిద్దే వాడే గురువన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణని అదర్శంగా తీసుకొని నేటితరం ఉపాధ్యాయులు ముందుకు సాగాలని కోరారు. ఈసందర్భంగా విద్యార్థులు అయనను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**టైం పాఠశాలలో:** హాలియాలోని టైం పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులకు అటలపోటీలను నిర్వహించి సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల




ప్రిన్సిపాల్ కత్తి కోటిరెడ్డి, డైరెక్టర్ మందా నరేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయిలో చిట్యాల ఉపాధ్యాయులకు ఉత్తమ పురస్కారాలు

*చిట్యాలరూరల్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త*



ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం ప్రతిఏటా అందించే జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారానికి చిట్యాల మండలంలోని వివిధ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న పలువురు ఉపాధ్యాయులు ఎంపికైన విషయం తెలిసిందే. మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగిన పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, కలెక్టర్ ఆర్.వి కర్ణన్, ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, రమావత్ రవీంద్రనాయక్, నోముల భగత్, గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డిల చేతుల మీదుగా మండలంలోని వనిపాకల జడ్పీ ఉన్నత పాఠశాల జీవశాస్త్రం ఉపాధ్యాయుడు రాపోలు శ్రీనివాస్, నేరడ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు బండ విజయ్ కుమార్, జడ్పీ ఉన్నత పాఠశాల గణితశాస్త్ర ఉపాధ్యాయుడు దాసరి శ్రీరాములు, హిందీ ఉపాధ్యాయురాలు అఫ్రోజ్ బేగం, ఉరుమడ్ల ప్రాథమిక పాఠశాల ఉపాద్యాయుడు బొప్పని యాదయ్య, చిన్నకాపర్తి గ్రామంలోని ఎస్సీ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు కసిరెడ్డి శోభారాణిలు పురస్కారాలను అందు కున్నారు. ఈసందర్భంగా ఉపాధ్యాయులను శాలువాలతో సత్కరించి, పురస్కా రాలతో పాటు, మెమోంటోను అందజేశారు. ఉత్తమ ఉపాధ్యా యులుగా ఎంపికైన ఉపాధ్యాయులను పీఆర్టీయూ టీఎస్, యుటిఎఫ్, జిటిఏ ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు అభినందనలు తెలిపారు.

## సీఎం కెసిఆర్‌ను మునుగోడు నుండి పోటీ చేయాలి: కంచుకట్ల సుభాష్

*మర్రిగూడ, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త*



వెనుకబాటుకు గురైన మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి చెందాలన్నా, ఫ్లోరైడ్ రహిత ప్రాంతంగా తీర్చిదిద్దబడాలంటే ముఖ్యమంత్రి కెసిఆర్ మునుగోడు నియోజకవర్గం నుండి పోటీ చేయాలని ఫ్లోరోసిస్ విముకి ్త పోరాట సమితి రాష్ట్ర కన్వీనర్ కంచుకట్ల సుభాష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చర్లగూడ, కిష్టరాంపల్లి, గొట్టిముక్కల ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి కావడం సీఎం కెసిఆర్‌తోనే సాధ్యమవుతుందన్నారు. ఇక్కడి ప్రాంత ప్రజా ప్రతినిధులు, నాయకులు అభివృద్ధి పర్చడంలో నిర్లక్ష్యం వహి స్తున్నారని విమర్శిం చారు. ఈ ప్రాజెక్టులు పూర్తి అయి నట్లయితే మూడున్నర లక్షల ఎకరాలకు సాగు నీరు అందుతుందన్నారు. మునుగోడు, దేవరకొండ ఎమ్మెల్యే లకు ఈ ప్రాంతాల అభివృద్ధి పట్టనట్లుగా వ్యవహ రిస్తున్నందున రానున్న ఎన్నికల్లో తక్షణం సీఎం కెసిఆర్ పోటీ చేసినట్లయితే ఫ్లోరైడ్ ప్రాంత గ్రామాలు కెసిఆర్‌ను పువ్వుల్లో పెట్టి గెలిపించుకుంటామని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ఉధృతంగా ప్రవహిస్తున్న మూసీ

### బీబీనగర్-పోచంపల్లి మండలాలకు రాకపోకలు బంద్

*బీబీనగర్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త*



గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు యాదాద్రి భువనగిరి ఇజల్లా బీబీనగర్ మండల పరిధిలోని రుద్రవెల్లి వద్ద గల మూసీ వంతెనపై నుంచి ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో అధికారులు మూసీ వంతెనకు ఇరువైపులా బారికేట్లను ఏర్పాటు చేసి రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. మూసీ ఉధృతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం

*బీబీనగర్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త*



బీబీనగర్ సమీపంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక మహిళా డిగ్రీ కళాశాలలో వృక్ష శాస్త్ర విభాగంలో పనిచేస్తున్న డా॥పుట్ట రూప 2022-23 సం.రంలో చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా సంస్థ కార్యదర్శి నవీన్ నికోలస్ గారి కార్యాలయంలో సెప్టెంబర్ 5న జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో సన్మానించారు. ఉపాధ్యాయుల వల్ల మాత్రమే సమాజ అభివృద్ధి సాధ్యమౌతుందని ఈ సందర ్భంగా గురుకుల కార్యదర్శి నవీన్ నికోలస్ అన్నారు. తమ కళాశాల అధ్యాపకురాలు డా॥రూప ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకోవడం సంతోషంగా ఉందని కళాశాల ప్రిన్సిపల్ డా॥ రామక పాండురంగశర్మ పేర్కొన్నారు.

## ఘనంగా జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం

*కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త*

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమంద సత్యనారాయణ అధ్యక్షత వహించి డా.సర్వేపల్లి రాధాకృష్ణ యొక్క జన్మదినం సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించడం జరుగు తుందని తెలిపారు. ఉపాధ్యాయుల యొక్క సర్వీస్‌లను ఉద్దేశించి ఉపాధ్యా యులు నిరంత విద్యార్థులని, విద్యార్థుల కోసం ఎంతో శ్రమించి చక్కటి విద్యను నేరి ్పస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యా యులు శ్రీనివాసులు, కొర్ర లోక్యానాయక్, జగదీష్, సైదా నాయక్, చంద్రయ్య, సముద్రాల శ్రీనయ్య, ఎపి నైజర్ జనార్ధన్ రెడ్డి, అక్కిరెడ్డి శ్రీపతిరావు, కలమ్మ, నాగేంద్రమ్మ, ఉమామహేశ్వరి, నీరజ, లింగారెడ్డి, సూర్య, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్‌పిసిఎల్ అవార్డు సాధించిన ఎఫ్‌పిఓ డైరెక్టర్ సోమా పవన్‌కుమార్

*పెద్దవూర, సెప్టెంబర్ 9 ప్రభాతవార్త:*



జాతీయస్థాయిలో ప్రతిషా ్టత ్మకమైన ఐసిఎఆర్ ఎన్ఏఏ ఆర్ఎం 48వ వ్యవస్థాపక దినో త్సవం సందర్భంగా బెస్ట్ ఎమర్జింగ్ ఎఫ్‌పిఒ డైరెక్టర్ సోమ పవన్‌కుమార్ ఐసిఏఆర్ డైరెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవార్డు అందుకోవడం మరింత సంతోషాన్ని ఇచ ్చిందన్నారు. శ్రేయోభిలాషులు, మండల ప్రజలు ఇంకా మరెనో ్న అవార్డులు అందుకోవాలని కోరారు.

# చేనేతను విస్మరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

- మోడీవచ్చాక సంక్షేమ బోర్డు పథకాలు రద్దు
- బిజెపి మనుధర్మ శాస్త్రాన్ని ప్రచారం చేస్తుంది
- సహకార వ్యవస్థను వెంటనే పునరుద్ధరించాలి
- చేనేత బందు పథకాన్ని అమలు చేయాలి
-ఈనెల 22న హైద్రాబాద్‌లో అఖిల భారత చేనేత సదస్సు
- సిపిఐఎం కేంద్ర కమిటి సభ్యులు చెరుపల్లి సీతారాములు




*నల్లగొండటౌన్ సెప్టెంబర్ 5 ప్రభాతవార్త*

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేనేత రంగాన్ని పూర్తిగా విస్మరిస్తోంది. నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చాక చేనేత సంక్షేమ బోర్డును రద్దు చేయడమే గాకుండా సంక్షేమ పథకాల సంస్థలను రద్దు చేశారని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చెరుపల్లి సీతారాములు మండిపడ్డారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పద్మశాలీ భవనంలో ఏర్పాటు చేసిన తెలంగాణ కార్మిక సంఘం రాష్ట్ర 2వ మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరైమాట్లాడారు. రాష్ట్రంలో, దేశంలో చేనేత జీవన స్థితిగతులపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి ఏంటనే విషయాలను చర్చించి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రయత్నిస్తామన్నారు. బిజెపి చేనేత కోసం ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలను రద్దు చేస్తుందని విమర్శించారు. అనేక ఉద్యమాల ఫలితంగా కేంద్రంలో కొన్ని పథకాలను తెచ్చుకున్నామని, బడ్జెట్ రాబట్టుకోవడం కోసం కూడా జరిగిందని తెలిపారు. వెంటనే సహకార వ్యవస్తను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు జరపాలని, క్యాష్ క్రెడిట్ ఇవ్వాలని, సహకార సంఘాల ద్వారా, మగ్గాల ద్వారా పని కల్పించి సరైన పద్ధతిలో కూలిపెంచిఇవ్వాలని డిమాండ్ చేశారు. దళితబంధు లాగానే మగ్గం వేసే ప్రతికుటుంబానికి రూ.10లక్షలు ఇస్తూ చేనేత బంధును అమలు చేయాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికుల కుటుంబాలపై ప్రభుత్వానికి ఏ మాత్రం ప్రేమ ఉన్నా చేనేత బంధు పథకాన్ని అమలు చేయాలన్నారు. చేనేత సమస్యల పరిష్కారం కోసం రానున్న రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈనెల 22న హైద్రాబాద్‌లో నిర్వహించే అఖిల భారత చేనేత సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. చేనేత కార్మిక సంఘం రాష్ట్ర 2వ మహాసభలకు అధ్యక్ష వర్గంగా గంజి మురళీధర్, గుర్రం నరసింహ, కందగట్ల గణేష్‌లు వ్యవహరించారు. మహాసభల ప్రారంభానికి ముందు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చెరుపల్లి సీతారాములు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సమావేశంలో గౌరవ సలహాదారులు కూరపాటి రమేష్, బడుగు శంకరయ్య, పాసికంటి లక్ష్మి నర్సయ్య, గోషికస్వామి, గుండు వెంకట నర్సు, చంద్రశేఖర్,కూరపాటి రాములు, చిలుకూరి లక్ష్మినర్సు, కర్నాటి భిక్షం, నామని ప్రభాకర్, దండెంపల్లి సత్తయ్య, రైతు సంఘం నాయకులు కుంభం కృష్ణారెడ్డి, గంజి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధితో పాటు ఉన్నత విద్య ఎంఎస్ఎన్ గ్రూప్ ఆఫ్ కంపెనీలో ఉద్యోగాలకు నేడు జాబ్‌మేళా

*ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ:*

నల్లగొండ జిల్లాలోని ఇంటర్మీడియేట్ (యంపిసి లేదా బైపిసి) ఉత్తీర్ణులైన విద్యార్థులకు హైదరాబాద్‌కు చెందిన ఎంఎస్ఎన్ గ్రూప్ ఆఫ్ కంపెనీ నందు ఉపాధితో పాటు ఉన్నత విద్య కల్పించుటకు నేడు ఉదయం 9 గంటలకు జ్యోతి వొకేషనల్ జూనియర్ కాలేజీ హైద్రాబాద్‌రోడ్‌లో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు నల్లగొండ జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎన్.పద్మ తెలిపారు. వయస్సు 17నుండి 20 సంవత్సరాలు మధ్య ఉండాలని, ఎస్ఎస్‌సిలో కనీసం 60శాతం మరియు ఇంటర్మీడియేట్‌లో 55శాతం మార్కులతో ఎంపిసి లేదా బైపిసి వొకేషనల్ కోర్సు (బ్రిడ్జికోర్సు నందు కెమిస్ట్రి సబ్జెక్టు) ఉత్తీర్ణులు అయ్యి ఉండాలని ఆమె పేర్కొన్నారు. ఒకే ప్రయత్నంలో ఇంటర్మీడియేట్ ఉత్తీర్ణులై ఉండాలని ఇంటర్మీడియేట్ 2022 23 సంవత్సరం నుండి మాత్రమే ఉత్తీర్ణులై ఉండాలని ఆమె పేర్కొన్నారు. ఎంపిక కాబడిన వారికి రూ.11వేలు స్థూల జీతం, కుటుంబ సభ్యుల కోసం ఎంప్లాయి స్టేట్ ఇన్సూరెన్స్ ఇవ్వనున్నట్లు తెలిపారు. హైద్రాబాద్‌లోని ప్రఖ్యాత విశ్వ విద్యాలయం నుండి ఉచిత ఉన్నత విద్య (బిఎస్సీ కెమిస్ట్రీ) స్పాన్సర్ చేయనున్నట్లు మొదటి రెండు సంవత్సరాలకు సబ్సిడీ వసతి, క్యాంటీన్ సౌకర్యం ఉచిత రవాణా సౌకర్యం ఏర్పాటు ఉంటుందని అన్నారు. పైన పేర్కొన్న అర్హతలు కలిగిన అభ్యర్థులు 5పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు,ఎస్ఎస్‌సి,ఇంటర్మీడియేట్ సర్టిఫికేట్స్,ఆధార్‌కార్డు జీరాక్స్, ఒరిజినల్ తీసుకొని జ్యోతి ఒకేషనల్ జూనియర్ కాలేజీహైద్రాబాద్ రోడ్ నల్లగొండ నందు ఇంటర్వ్యూకు హాజరు కాగలరు. మరిన్ని వివరాలకు ఫోన్ 7075986130. 7095612963, 9849003379 లలో సంప్రదించాలని ఆమె ఈ ప్రకటనలో తెలిపారు.

## కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకు రావడంలో మహిళలు కీలకపాత్ర

### - కాంగ్రెస్‌పార్టీ మహిళ కోఆర్డినేటర్లు షాహిన్, శాంత ఫిలిప్స్

*నల్లగొండటౌన్ సెప్టెంబర్ 5 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడంలో మహిళలు కీలక పాత్ర పోషించాలని నల్లగొండ, భువనగిరి పార్లమెంట్ మహిళకో ఆర్డినేటర్లు షాహిన్, శాంతా ఫిలిప్స్ పిలుపునిచ్చారు. మంగళ వారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని భువనగిరి పార్లమెంట్ సభ్యుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి అధ్యక్షతన మండల, నియోజకవర్గ మహిళ కోఆర్డినేటర్ల సమావేశంజరిగింది. ఈ సమావేశంలో రానున్న ఎన్నికలకు సంబంధించి ప్రచార కార్యక్రమాలు, మహిళ కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం, నియోజకవర్గ, మండల కోఆర్డినేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. సంక్షేమపథకాలు అందుతాయన్నారు. ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమాన్ని మహిళకాంగ్రెస్ నాయకురాళ్లు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వస్తే రూ.500లకే గ్యాస్, ఇందిరమ్మ ఇల్లు, పెన్షన్‌లు, రైతు బంధు నగదు పెంపు తదితర సంక్షేమపథకాలను ప్రజలకు వివరించాలన్నారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యక్రమాలలో మహిళలు పెద్ద సంఖ్యలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మహిళ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గాజుల సుకన్య, జిల్లా ఉపాధ్యక్షురాలు ఎగ్గడి సుజాత, జిల్లాకార్యదర్శి బి.సుజాత, నల్లగొండ పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య, నియోజకవర్గ మండల కోఆర్డినేటర్లు పన్నాల రంగమ్మ, పొనుగోతు నారాయణమ్మ, సువర్ణ, లలిత, రంగమ్మ, పద్మ, జాను, అస్రబి, చాన్, జ్యోతి, అంజమ్మ, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌లపై వివక్షతను విడనాడాలి

### ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో ప్రత్యేక పత్రిక సమావేశం



*ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:*

తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో మునుగోడు మండల కేంద్రంలో మనీగార్డెన్స్‌లో ప్రత్యేక పత్రిక సమావేశం నల్లగొండ జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు వెలుగు రవి ముదిరాజ్ ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘం నాయకులు నిర్వహించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ మునుగోడు నియోజకవర్గ టికెట్‌పై పునరాలోచించాలి.ముదిరాజ్‌లపై వివక్షతను విడనాడి, బిఆర్ఎస్‌పార్టీ మునుగోడు నియోజకవర్గ టికెట్ ముది రాజ్‌లకు కేటాయించాలి. 33,500ఓట్లు మునుగోడు నియోజకవర్గంలో ముదిరాజ్‌లవి ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ముదిరాజ్‌లను గుర్తించకపోవడం, ఒక టికెట్ కూడా కేటాయించకపోవడం బాధాకరం మునుగోడు నియోజక వర్గంలో ఒక్క ముదిరాజ్ ఓటు కూడా మమ్ములను గుర్తించని పార్టీకి పడదు. కేసిఆర్ పట్టు విడవకపోతే ఓటమిని చవి చూడక తప్పదు. జాతి ఐక్యత కోసం ముదిరాజులంతా పోరాడాలని, మన జాతిని నిర్వీర్యం చేయాలని చూస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పాలి. త్వరలో నియోజకవర్గ ముదిరాజుల ఆత్మీయ సమావేశం ఉంటుందనితెలిపారు. పార్టీలకతీతంగా అన్ని బిసి, ఎస్టీ, ఎస్సీ కులాలను కలుపుకొని ఉమ్మడి అభ్యర్థి ఎన్నికల్లో నిలపాలని ఆత్మీయ సమ్మేళనంలో తీర్మానించనున్నామని తెలిపారు.

## జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుకు ఉపాధ్యాయులు ఎన్నిక

*గుర్రంపోడ్, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:*



గుర్రంపోడ్ మండల పరిధిలో గల పాల్వాయి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజిక్స్ బోధిస్తున్న పసునూరి శ్రీనివాస్ మరియు హిందీ సబ్జెక్టు బోధించే మహమ్మద్ అన్వర్‌పాషా మంగళవారం రోజున జరిగిన ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో ప్రకటించిన ఉత్తమ ఉపాధ్యాయులుగా వీళ్ళిద్దరు ఎంపిక అవ్వడం జరిగింది. వీరిని మంగళవారం రోజున జరిగిన కార్యక్రమంలో డిఈఓ మరియు మన జిల్లాకు సంబంధించిన ఎమ్మెల్యేలు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మరియు పాధ్యాయుని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కుకుడాల శ్రీనివాస్, రమణ, అన్వర్ పాషా, నేలంటి వెంకటేశ్వర్లు, రమావతు రమేష్, విష్ణుకాంత, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపిపిల ఫోరం జిల్లా అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు

*గుర్రంపోడ్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:*

గుర్రంపోడ్ మండల తానెపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు, 6వ వార్డు మెంబర్ మేరెడ్డి పుష్పమ్మ మంగళవారం తెల్లవారు జామున అనారోగ్యంతో మరణించారు. వారి మృతదేహానికి పూల మాల వేసి కుటుంబ సభ్యులను ఎంపిపి మంచికంటి వెంకటేశ్వర్లు పరామర్శించారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజ్జల చెన్నారెడ్డి, ఎంపిపి సామల బొజ్జయ్య, ఎంపిటిసి శేఖర్‌రెడ్డి, సీనియర్ నాయకులు ఎల్ఎన్ రెడ్డి,తరి వెంకటయ్య, అంజయ్య, గ్రామశాఖ అధ్యక్షులు పూల సహదేవ, ప్రధాన కార్యదర్శి శివర్ల శ్రీను, పాపిరెడ్డి, మట్టిపల్లి వెంకటయ్య, బొమ్ము శివ, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## కొనసాగుతున్న నిరసన

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త*

సర్వీసు క్రమబద్ధీకరణ కోసం పెన్‌డౌన్ చేపట్టిన కాంట్రాక్టు అధ్యాపకుల నిరసనలు కొనసాగుతున్నాయి.మంగళవారం మహాత్మాగాంధి విశ్వ విద్యాలయ అధ్యాపకుల నిరసన కార్యక్రమం రెండో రోజుకు చేరింది. కారర్యక్రమంలో డా॥మధుసుధన్ రెడ్డి, డా॥శ్రీధర్,డా॥సత్తిరెడ్డి, మౌనిక, రాజేశ్వరి,డా॥పండరయ్య తదితర అధ్యాపకులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసే పార్టీలో చేరికలు

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త*

బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి వివిధ పార్టీల నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని స్థానిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు.మంగళవారం మండలంలోని తొండల్‌వాయి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన 100 మంది మహిళలు మాజీ సర్పంచ్ చింత ప్రమీల ఆధ్వర్యంలో ఆయన సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరిన వారికి ఆయన గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలే వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయని పార్టీ గెలుపు కోసం ప్రతీ ఒక్కరూ కృషి



చేయాలని కోరారు.పార్టీలో చేరిన వారిలో చింత ప్రకాష్, వార్డు సభ్యులు చింత ఎల్లమ్మ, చింత సర్వమ్మ, మంగమ్మ,లింగమ్మ, రజిత, బింగి శంకరయ్య, చింత ప్రకాశ్, చింత రవి, మహేశ్ తదితరులు ఉన్నారు.




## లోక్ అదాలత్‌లను సద్వినియోగం చేసుకోవాలి

*నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త*

ఈ నెల 9న స్థానిక రైతు వేదికలో జరుగనున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అగ్రిగోల్డ్ క్లినిక్ పారాలీగాన్ వాలంటీర్ షబ్బీర్ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రతి మంగళవారం, శుక్రవారం అగ్రి క్లినిక్ వ్యవసాయ న్యాయ సలహా కేంద్రంలో సమావేశం ఉంటుందని దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగ పరుచుకోవాలని కోరారు.దీనిలో క్రిమినల్ కేసులు, సివిల్ , చెక్ బౌన్స్ , మనోవర్తి మోటార్ వాహన ప్రమాదం కేసులు చలాన్ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను రా.ఈ మార్గం ద్వారా సామరస్యంగా పరిష్కరించేందుకు లోక్ అదాలత్ చక్కని అవకాశంగా వినియోగించుకోవాలని ఏ మైనా అనుమానాలు ఉంటే ఈ నెల9న జరిగే జాతీయ లోక్ అదాలత్ వేదికకు వచ్చి చర్చించుకోవచ్చని ఆయన తెలిపారు.కార్యక్రమంలో మండలంలో పారానికల్ వాలంటీర్లు, అద్దంకి శ్రీశైలం, పులిజాల రమేశ్, బొబ్బలి అరుణ జ్యోతి, రైతు వేదికలో ప్రతి మంగళవారం, శుక్రవారం అందుబాటులో ఉంటారని తెలిపారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్‌లు పంపిణి

*నకిరేకల్, సెప్టెంబర్ 05 ప్రభాతవార్త :*




నకిరేకల్ పట్టణంలో లయన్స్‌క్లబ్ సభ్యుఉ తవిడబోయిన సైదులు పుట్టిన రోజు సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్‌లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు వంటెపాక సోమేష్, సిడి మెంబర్ మారిడి చంద్రశేఖర్ శెట్టి, కార్యదర్శి వెన్నం శ్రీను, కోశాధికారి ప్రేమ్‌నాథ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# సంక్షేమ పథకాల పితామహుడు సిఎం కెసిఆర్

**......ఎమ్మెల్యే రవీంద్రకుమార్**

*దేవరకొండ,5సెప్టెంబర్,ప్రభాతవార్త:*

ముఖ్యమంత్రి కెసిఆర్ సంక్షేమ పథకాల పితామహుడుఅని,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పథకాలు దేశానికే ఆదర్శం అని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దేవరకొండ మండలానికి చెందిన 52మందికి రూ.52 లక్షలు, కొండమల్లేపల్లి మండలానికి చెందిన 32మందికి 32 లక్షల రూపాయల కళ్యాణ లక్ష్మి చెక్కులను, చీరలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూపేద ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ,కళ్యాణ లక్ష్మి పేదలకు వరం అన్ని దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దేశంలో ఎక్కడా లేనివిదంగా గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లు పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి లక్ష్యం అని,అందుకు అనుగుణంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశానికే మార్గదర్శిగా మారారని అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి సలహాదారుడు మారుపాకుల సురేష్ గౌడ్, పసునూరి



యుగేందర్‌రెడ్డి,రైతుబంధు అధ్యక్షుడు టివిఎన్ రెడ్డి,రమావత్ దాస్రునాయక్, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్,నేనావత్ శ్రీను, మాజి ఎంపిపి మేకల శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, తులసిరామ్, జెల్ల రేణుగౌడ్,పాత్లవత్ దాస్రు నాయక్, రమావత్ దీప్లా నాయక్, దేవరకొండ,కొండమల్లేపల్లి మండలాల తహసీల్దార్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి పథకానికి అర్హులైన పేదలను ఎంపిక చేయాలి

*నకిరేకల్, సెప్టెంబర్ 05 ప్రభాతవార్త :*




గృహలక్ష్మి పథకానికి అర్హులైన పేదలను ఎంపిక చేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి జిల్లా నాయకులు అంబటి చిరంజీవి అన్నారు. నకిరేకల్‌లోని యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గృహలక్ష్మి పథకానికి నియమ నిబంధనలు లేకుండా ధరఖాస్తులు తీసుకోవాలని, అర్హులైన పేదలందరికి గృహలక్ష్మి పథకం వర్తింపజేయాలన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా రూ.6లక్షలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం స్థలం లేని వారికి స్థలంతో పాటు గృహలక్ష్మి ఇంటి నిర్మాణం చేపట్టి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బీరెడ్డి సత్తిరెడ్డి, రాములు, వెంకన్న తదితరులు ఉన్నారు.

## జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ఉత్తమ జిల్లా ఉపాధ్యాయ అవార్డు స్వీకరించిన ఎండి రెహమాన్

*కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త*



కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని గుమ్మడవల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ ఎందరో విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్ది వృత్తినే దైవంగా భావించే ఎండి రెహమాన్ డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆవి కర్ణన్, డిఈవో బిక్షపతి, దేవరకొండ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్, నల్లగొండ ఎంఎల్ఎ కంచర్ల భూపాల్‌రెడ్డి, నాగార్జునసాగర్ ఎంఎల్ఎ నోముల భగత్, ఇతర జిల్లా ముఖ్యుల చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చేతులమీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును స్వీకరించిన ఎండి రెహమాన్‌కి గుమ్మడవల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవకుమార్, వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ గుండెబోయిన లింగం యాదవ్, గ్రామ పంచాయితీ సెక్రటరీ శ్రావణ్‌కుమార్, మాజీ ఉపసర్పంచ్ షేక్ జహంగీర్, జన చైతన్య యువజన సంఘం సభ్యులు కొత్తగొల్ల నరసింహ, కొండమీది శంకర్, డ్రీమ్ హోమ్ ప్లాన్స్ అండ్ డిజైనర్ సివిల్ ఇంజినీర్ ఫయాజ్, గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

## నాంపల్లిని రెవిన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

*నాంపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త*



నాంపల్లి మండలాన్ని కేంద్రంగా చేసుకుని మర్రిగూడ, నాంపల్లి, చింతపల్లి, గుర్రంపోడు మందలాలతో రెవిన్యూ డివిజన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అఖిలపక్షాలు మంగళవారం డిమాండ్ చేశాయి. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నిరసన చేపట్టి తహసీల్దార్ ద్వారా అభ్యంతరాన్ని వినతిపత్రం రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ నాంపల్లి మండలం చాలా వెనుకబడిన ప్రాంతమని, 1982లోనే తాలూకా కేంద్రంగా విరాజిల్లిందన్నారు. అటువంటి ప్రాంతం అన్ని రంగాల్లో వెనుకబడి చాలా ప్రభుత్వాల వివక్షకు గురైందన్నారు. నాంపల్లి మండలాన్ని చ ండూరు రెవిన్యూ డివిజన్‌లో కలపకుండా నాంపల్లి రెవిన్యూ డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేయాలని, దేవరకొండను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు గాదెపాక వేలాద్రి, కోరె సాయిరాం, పల్లేటి వినోద్‌కుమార్, నాంపల్లి సతీష్, మోగుదాల పార్వతమ్మ, గాదెపాక సైదులు, దేవతపల్లి అంజి, వల్లపు శివకుమార్, బుషిపాక వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల పంపిణీని పరిశీలించిన దూదిమెట్ల బాలరాజు

*నాంపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త*



మండలంలోని లింగోటం, కేతపల్లి, బండ తిమ్మాపురం, ముష్టిపల్లి, సుంకిశాల గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత గొర్రెల పంపిణీని మంగళవారం తెలంగాణ రాష్ట్ర షీప్స్ అండ్ గోట్స్ డెవలప్‌మెంట్ కార్పోరేషన చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గొల్ల, కురుమల సంక్షేమాన్ని కాంక్షిస్తూ ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలన్నారు. పథకం అమలులో అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని, విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ వైద్యాధికారి యాదగిరి, డాక్టర్ విశ్వేశ్వరరావు, నాగయ్య, పంగరాం మోహన్ యాదవ్, కొండల్ యాదవ్, బెల్లి సత్తయ్య, మాజీ సర్పంచ్ రాజమల్లు యాదవ్, నూనె వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకతతో ప్రవేశపెట్టినది ధరణి



## ఇతర రాష్ట్రాల అధికారులకు ధరణిపై వివరించిన రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ భాస్కర్‌రావు

**భువనగిరి, ప్రభాతవార్త :** పూర్తి పారదర్శకతతో వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ కోసం రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రవేశపెట్టిందని జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ ఏ.భాస్కరరావు తెలిపారు. మంగళవారం రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, మధ్య ప్రదేశ్, హర్యానా, ఛత్తీస్‌ఘ్, తదితర రాష్ట్రాల నుండి కేంద్ర ప్రభుత్వానికి చెందిన 39 మంది అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ల బృందం భారత దర్శన్ కార్యక్రమంలో జిల్లాల సందర్శలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయాన్ని సందర్శించి పలు విభాగాలను పరిశీలించారు. అనంతరం సమావేశ మందిరంలో వారికి అడిషనల్ రెవెన్యూ కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ధరణి, రైతు బంధు, రైతు భీమా, మీ సేవా కేంద్రాల పనితీరును పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ధరణి సేవలను వివరిస్తూ ధరణి రాకముందు సబ్ రిజిష్టర్ కార్యాలయాలలో రిజిస్ట్రేషన్స్ జరిగేవని, తరువాత మ్యుటేషన్స్ కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ ప్రజలు తిరిగేవారని, ఆ కష్టాలు తొలగిస్తూ తహసిల్దార్‌లనే సబ్ రిజిష్టర్‌లుగా చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఒకే చోట రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ పనులను, డిపాజిట్ పాస్ బుక్ అందించడం జరుగుతున్నదని, తద్వారా సమయభారం తగ్గుతుందని, రైతులు కోరుకున్న సమయంలో కోరుకున్న రోజును వారే నిర్దేశించుకుని అదే రోజు ధరని ఆన్‌లైన్ ద్వారా స్లాబ్ బుక్ చేసుకుని రిజిస్ట్రసేన్ ప్రక్రియ పూర్తి చేసుకోవచ్చునని తెలిపారు. దీర్ఘకాలిక భూసమస్యలకు పరిష్కారం కోసం, పూర్తి పారదర్శకతతో క్రయ విక్రయాలు జరిగేలా ధరని రూపొందించబ డిందని, గతంలో జరిగిన తప్పులకు సవరణ చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాల మాడ్యూల్స్ ధరణిలో పొందుపరచడం జరిగిందని తెలిపారు. తద్వారా రైతు భీమా, రైతు బంధు పథకాలకు ధరఖాస్తు చేసుకునేలా సులభతరం చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వ్యవసాయం కోసం పెట్టుబడి సహాయం కొరకు నగదు రూపంలో అందించి రైతుకు ఆర్దిక మనోధైర్యం కలిగించేందుకు రైతు బంధు పథకం ప్రవేశపెట్టిందని, ఇప్పటి వరకు వానాకాలం, యాసంగికి ఎకరానికి రూ.10వేల చొప్పున 11 దఫాలుగా రైతాంగానికి రూ.2వేల802కోట్ల 56 లక్షలను 2,66,881 మంది రైతులకు వారి బ్యాంకు ఖాతాలలో నేరుగా జమ చేయడం జరిగిందని తెలిపారు. రైతు మరణిస్తే అతని కుటుంబానికి మనోధైర్యం కలిగిస్తూ రూ.5లక్షల వారి నిమిని ఖాతాలో పది రోజులలోపు జమ చేయడం జరుగుతుందని, సంబంధిత భీమా ప్రీమియం ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. దీని కోసం 19 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వరకు వయస్సు వారు అర్హులని, ఒక గుంట భూమి కలిగినా ఆ రైతు కుటుంబం అర్హులని తెలిపారు. ఇప్పటి వరకు 3002 మంది రైతు కుటుంబాలకు రూ.150 కోట్ల 10 లక్షలు చెల్లించడం జరిగిందని తెలిపారు. పారదర్శకంగా, సులభంగా, వేగంగా ప్రజలకు కావాల్సిన అన్ని ప్రభుత్వ విభాగాల సేవలను ఒకే వేదిక ద్వారా ఆన్‌లైన్ ధరఖాస్తులు, తిరిగి మంజూరు అయిన ధృవీకరణ పత్రాలకు ప్రజలకు సకాలంలో సత్వరంగా అందించేందుకు మీసేవా కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, తద్వారా నిరుద్యోగులకు కూడా ఉపాధి కల్పించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో 71 మీ సేవాకేంద్రాలు పనిచేస్తున్నాయని, ప్రతి మండలంలో ఈ కేంద్రాల ద్వారా ప్రజలకు కుల, ఆదాయ ఉద్యోగ, సదరన్, ఆధార్, సంక్షేమ పథకాలు తదితర శాఖల అనుసంధానంతో విస్తృత సేవలు అందించడం జరుగుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, హైద్రాబాద్ మర్రి చెన్నారెడ్డి, మానవ వనరుల అభివృద్ధి సంస్థ ఫ్యాకల్టీ అధికారి వినోద్ గౌడ్, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, కలెక్టరేట్ సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్, పాల్గొన్నారు.





# సదరం స్లాట్ పరేషాన్

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:

సదరం స్లాట్ పరేషాన్ అనే వార్తా ప్రచురితమైనది సదరం స్లాట్ ప్రతినెల జిల్లా కమిటి నిర్ణయించిన ప్రకారం ముందస్తు పత్రిక ప్రకటన ద్వారా విడుదల చేయబడుచున్నవి. మీ సేవ ఆన్‌లైన్ సదరం స్లాట్ వైకల్యం కలిగిన వారికి మాత్రమే ఉద్దేశించబడినవి. కానీమోకాళ్ళ నొప్పులు లేదా వయస్సు పైబడిన వారు స్లాట్‌లు బుక్ చేసుకొనుచున్నారని మా దృష్టికివచ్చినది. మీ సేవా వారు ఇట్టి విషయాన్ని లబ్ధిదారులకు తెల్పగలరు. దివ్యాంగులకు కల్గుచున్న అసౌకర్యాన్ని నివారించుటకు జిల్లా సమన్వయ సమావేశంలో చర్చించి అందరికి సౌకర్యవంతంగా నిర్ణయము తీసుకొనుట జరుగును. సదరం ధృవీకరణ సమయంలో మద్యవర్తులను నమ్మి మోసపోవద్దని అర్హత లేని వారు ధృవీకరణ పొందుటకు ప్రయత్నించుట,పొందుట ఇచ్చుట శిక్షార్హము కాగలరు.

## మున్సిపల్ స్థలాన్ని కబ్జా చేయబోయిన వ్యక్తిపై కేసు నమోదు

### వివరాలు వెల్లడించిన మున్సిపల్ కమీషనర్

**భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :** పోచంపల్లి పురపాలక సంఘ పరిధిలో మున్సిపల్ స్థలాన్ని కబ్జా చేయడానికి పాల్పడిన వ్యక్తిపై సాథనిక పోలీసు స్టేషన్ నందు కేసు నమోదు అయ్యిందని మున్సిపల్ కమీషనర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ మాట్లాడుతూ .. సర్వే నెంబర్ 621,622, 623, 634చ636, 638,639, 642, 643, 645, 686, 687, 688, 689, 690, 691, 695, మరియు 699లో గల శ్రీమిత్రటౌన్ షిప్ నందు మున్సిపల్ కార్యాలయానికి కేటాయించిన 10 శాతం ఖాళీ స్థలాన్ని సుమారు ఎ.2.02 గుంటల స్థలాన్ని బద్దం భాస్కర్ అనే వ్యక్తి అక్రమంగా జేసీబీలతో చదును చేసి, ఖబ్జా చేయుటకు ప్రయత్నించినందున స్థానిక పోలీసు స్టేషన్ పరిధిలో కేసు నమోదు చేయించడం జరిగిందని వెల్లడించారు. పోచంపల్లి పట్టణ పరిధిలో గల మున్సిపల్ స్థలములను ఎవరైనా అక్రమంగా ఖబ్జా చేయుటకు ప్రయత్నించినట్లయితే వారిపై కూడా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మైనార్టీ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే గాధరి కిషోర్‌కుమార్



**మోత్కూరు, ప్రభాతవార్త :** తిరుమలగిరి పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో తెలంగాణ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమం కోసం ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన మైనార్టీ బంధు పథకం ద్వారా మోత్కూరు మండలంలోని ఐదుగురు అర్హులైన ముస్లీంలకు మైనార్టీ బంధు చెక్కులను మంగళవారం తుంగతుర్తి ఎమ్మెల్యే డా.గాధరి కిషోర్‌కుమార్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు కొండ సొమ్ముళ్ళు, దత్తప్పగూడెం ఎంపీటీసీ లక్ష్మణ్‌చారి, ఆయాజ్, తదితరులు పాల్గొన్నారు.

## హరితహారంలో భాగంగా మొక్కలు నాటిన మున్సిపల్‌చైర్మపర్సన్ సావిత్రి

**మోత్కూరు, ప్రభాతవార్త :** హరితహారం కార్యక్రమంలో భాగంగా మోత్కూరు పురపాలక సంఘం పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రి మేఘూరెడ్డి, మున్సిపల్ కమీషనర్ సీ.శ్రీకాంత్‌లు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ .. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంప్రసాద్, ఉపాధ్యాయుల వెంకటేశ్వర్లు, రాంరెడ్డి, మున్సిపల్ సిబ్బంది శ్రవణ్, జే.నాగరాజు, పాల్గొన్నారు.



## ఎంపిటిసి సైదమ్మ సీతారాములును పరామర్శించిన మంత్రి జగదీశ్వర్‌రెడ్డి

**పెన్‌పహాడ్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**

మండల పరిధిలోని పొట్లపహాడ్ గ్రామానికి చెందిన ఎంపిటిసి మేకపోతుల సైదమ్మ సీతారాములు పెద్ద కుమారుడు మేకపోతుల విక్రమ్ సోమవారం ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందగా మంగళవారం కుమారుడిని కోల్పోయి పుట్టెడు దు:ఖంలో ఉన్న ఎంపిటిసి సైదమ్మ సీతారాములు కుటుంబ సభ్యులను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి ఓదార్చారు. ఉదయం విషయం తెలుసుకున్న వెంటనే హుటాహుటిన పొట్లపహాడ్‌కు వెళ్లిన మంత్రి విక్రమ్ పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. మంత్రితో పాటు సంతాపం తెలిపిన వారిలో జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, జడ్పీటీసీ మామిడి అనిత అంజయ్య, అనంతారం ఎంపిటిసి మామిడి రేవతి, మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి యుగంధర్, సింగిల్‌విండో చైర్మన్ నాతాల జానకి రామ్‌రెడ్డి, సర్పంచ్ రామినేని పుష్పావతి కృష్ణయ్య, చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, మామిడి అంజయ్య, మామిడి శోభన్, పుట్టల శ్రవణ్‌కుమార్, మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఉన్నారు.



# ఎమ్మెల్యే కూసుకుంట్ల సమక్షంలో బిఆర్‌ఎస్‌లో చేరికలు

**చౌటుప్పల్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మున్సిపాలిటీలోని శ్రీ మణికంఠ పెయింటింగ్ యూనియన్ సభ్యులు సుమారు 150 మంది మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి సమక్షంలో మంగళవారం బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బిఆర్‌ఎస్ హైట్రిక్ విజయం సాధించడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, పలువురు కౌన్సిలర్లు, బిఆర్‌ఎస్ నాయకులు పాల్గొనగా, చేరిన వారిలో గంగాపురం రమేష్, బి.శ్రీనివాస్, సైదులు, కృష్ణ, జావెద్, రామలింగం, ప్రభాకర్‌రెడ్డి, లింగస్వామి, మల్లేశం, అంజయ్య, జంగయ్య, సత్తయ్య, వినోద్, నయిమ్, మహేశ్వర్, రామచంద్రం, మల్లేశం, శ్రీరాములు తదితరులున్నారు.



## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం



**మఠంపల్లి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీ నరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించు కొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చ కులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మినర్సిం హమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొత్త పంట రుణం రైతులకు చెల్లించేలా చర్యలు తీసుకోవాలి: స్థానిక సంస్థల అధనపు కలెక్టర్



### బ్యాంకర్లు, అగ్రికల్చర్ అధికారులు సమన్వయంతో పనిచేయాలి

**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ :** రుణమాఫీ పొందిన రైతుల రుణాలను రెన్యువల్ చేయాలని కొత్త పంట రుణం రైతులకు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని స్థానికసంస్థల అధనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బ్యాంకర్లు, వ్యవసాయ శాఖ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతురుణమాఫీ ప్రక్రియలో బ్యాంకర్లు,అగ్రికల్చర్ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. బ్యాంకర్స్ రెన్యూవల్ ప్రాసెస్‌ను స్పీడ్ అప్ చేయాలని, ఇందుకోసం అవసరమైతే అధనపు సిబ్బందిని నియమించాలని ఆయన కోరారు. క్షేత్రస్థాయిలో ఏఈవోలు,ఎంపివోలు, బ్యాంకర్స్ కలిసి పనిచేయాలని ఈ ప్రక్రియమొత్తము సెప్టెంబర్ చివరినాటికి పూర్తి కావాలన్నారు. రుణమాఫీ పొందిన రైతుల ఖాతాలో మళ్ళీరుణం మంజూరు చేసి రైతులకు ప్రయోజనం చేకూర్చాలని ఆయన తెలిపారు. ఈసమావేశంలో అధనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,వ్యవసాయ శాఖ జెడి శ్రవణ్‌కుమార్,లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రామిక్, ఉద్యాన శాఖ అధికారిణి సంగీతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## రైతన్నకు కెసిఆర్ పాలనలోనే అరుదైన గౌరవం దక్కింది: ఎమ్మెల్యే



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల



చెక్కులను పంపిణీ చేస్తున్న దృశ్యం

**మర్రిగూడ, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో రైతన్నకు అరుదైన గౌరవం దక్కిందని, రైతు సంక్షేమాలను ప్రవేశపెట్టడంలో తెలంగాణలో తప్ప దేశంలో మరే ఇతర రాష్ట్రాల్లో కూడా లేదని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గుమ్మకొండ కొండల్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన శివన్నగూడ రైతు సేవా సహకార సంఘం రైతుల రుణమాఫీ చెక్కుల పంపిణీ కార్యక్రమం చైర్మన్ బాలం నర్సింహ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ రైతులకు 24 గంటల కరెంట్ సరఫరాతో పాటు రైతు భీమా, రైతుబంధు, రుణమాఫీ, సకాలంలో ఎరువుల పంపిణ వంటి సంక్షేమాలను ప్రవేశపెట్టిన ఘనత కెసిఆర్‌కే దక్కిందన్నారు. అనంతరం శివన్నగూడ సహకార బ్యాంకు నుండి రూ. 4.38 కోట్లు 625 మంది రైతులకు రుణవిముక్తి జరిగిందన్నారు. ఆసరా ఫించన్, కళ్యాణలక్ష్మి, ఫ్లోరిన్ రహిత తాగు నీటిని అందించడంలో ప్రజలకు బిఆర్ఎస్ ప్రభుత్వ హయాం లోనే జరిగిందన్నారు. చర్లగూడ ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా నియోజవర్గ స్థాయిలో లక్షన్నర ఎకరాలకు సాగు నీటిని అందించనున్నట్లు తెలిపారు. అనంతరం పలువురు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిందిగా కోరారు.

**రాజకీయ వేదికగా మారిన రైతు రుణ విముక్తి కార్యక్రమం :** మండల కేంద్రంలో మంగళవారం జికెఆర్ గార్డెన్స్‌లో నిర్వహించిన రైతు రుణ విముక్తి చెక్కుల పంపిణీ కార్యక్రమం తాయిళాలతో రాజకీయ వేదికగా మారిందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో మునుగోడు నుండి తనను గెలిపించాలని సభాముఖంగా కోరారు. అంతే కాకుండా సీఎం కెసిఆర్ మూడవసారి అధికారంలోకి వచ్చినట్లయితే చర్లగూడ ప్రాజెక్టు, కిష్టరాంపల్లి ప్రాజెక్టు పూర్తి కావాలంటే మరోసారి కెసిఆర్‌ను సీఎంగా గెలిపించుకోవాలని, అదే విధంగా మునుగోడు నుండి కూడా తనకు మరో అవకాశం ఇవ్వాల్సిందిగా సమావేశంలో వెల్లడించారు. ప్రభుత్వ అధికారంగా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కూడా రాజకీయ వేదికగా పలువురి ప్రసంగాలపై ప్రతిపక్షాలు, సభకు హాజరైన సభ్యులు విమర్శనాస్త్రాలను సంధించడం కొసమెరుపు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి, జడ్పీటీసి పాశం సురేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తోటకూరి శంకర్, మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్, రైతు సమన్వయ కన్వీనర్ బచ్చు రామకృష్ణ, మునగాల వెంకటేశ్వరరావు, మునగాల నారాయణరావు, డిసివో కిరణ్‌కుమార్, సర్పంచ్ నల్ల యాదయ్యగౌడ్, పాక నగేష్, మాడెం వెంకటయ్య, విష్ణు, డైరెక్టర్లు మనోహర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో బలోపేతంలో ఉపాధ్యాయులు కీలక భాగస్వామ్యం కావాలి

### జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:** ప్రభుత్వ పాఠశాలల బలోపేతం ఉపాధ్యాయులు కీలక భాగస్వామ్యం కావాలని జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి కోరారు. మంగళవారం నాడు నల్లగొండ పట్టణంలోని చిన్నవెంకట్‌రెడ్డి ఫంక్షన్ హాల్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గురుపూజోత్సవం కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మన తెలంగాణ విద్యా వ్యవస్థ ఆదర్శంగా ఉందన్నారు. ఆదిశగా స్వరాష్ట్రంలో సిఎం కెసిఆర్ దీర్ఘదృష్టితో ఆలోచించి అన్ని వర్గాల విద్యార్థులకు ఏర్పాటు చేసిన గురుకుల పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని తల్లిదండ్రులలో హర్షం వ్యక్తం అవుతుందని ఆయన అన్నారు. 1100కు పైగా గురుకుల పాఠశాలలో అందుతున్న విద్య ఆదర్శమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ అనుభవం ఉన్న ఉపాధ్యాయులు ఉన్నారని అయినప్పటికి ప్రైవేట్ పాఠశాలలకు విద్యార్థులు వెళుతున్నారని అయితే ఎక్కడ లోపం ఉందో సరిదిద్దుకొని ప్రభుత్వ విద్యా వ్యవస్థబలోపేతానికి కృషిచేయాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ స్వగ్రామం మాఊరికి 100కిలో మీటర్ల దూరంలోనే ఉందని వారి గ్రామం సందర్శించినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు ఉన్నతస్థాయిలోకి వెళ్తే సంతోషించే తొలి వ్యక్తి టీచర్ అని గుర్తుచేశారు.ఇది ఉపాధ్యాయులకు ఎంతో దోహదం చేస్తుందని ఆయన తెలిపారు. నల్లగొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వపాఠశాలలో అడ్మిషన్ల కోసం పైరవీలు చేసే రోజులు రావాలని అందుకు ప్రభుత్వం అందించే మౌలిక సదుపాయాలతో విద్యాబోదన చేసి ప్రాముఖ్యతను పెంచాలని కోరారు. అప్పుడే ఉపాధ్యాయులపై తల్లిదండ్రులకు మరింత గౌరవం పెరుగుతుందన్నారు.దేవరకొండ ఎమ్మెల్యే



రవీంద్రకుమార్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ విద్యతోనే సకలం సిద్ధిస్తాయని భావించి ఆ దిశగా ప్రభుత్వం పాఠశాలల బలోపేతానికి నూతన సంస్థలు తెచ్చారని ఆయన అన్నారు. నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ మాట్లాడుతూ ఆదర్శవంతమై విద్యార్థులను తయారు చేయడంతో ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని అన్నారు. ఉత్తమ బోధన చేస్తూ విద్యా వ్యాప్తికి కృషిచేస్తున్న ఉపాధ్యాయులను సన్మానించుకోవడం శుభపరిణామంగా భావించాలన్నారు. అనంతరం కార్యక్రమం చివరిలో జిల్లాలో మొత్తము 249 మంది ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించి శాలువా మెమొంటోలతో ఘనంగా సత్కరించుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ రామచంద్రనాయక్, జిల్లా గ్రంథాలయ సంస్థచైర్మన్ రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి,రిటైర్డ్ ఐఎఎస్ చొల్లేటి ప్రభాకర్, డిఈఓ బిక్షపతి, జిల్లా కోఆప్షనన సభ్యులు తీగల జాన్ శాస్త్రి, జిల్లా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సంఘం అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్, విద్యాశాఖఅధికారులు ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణను త్వరితగతిన పూర్తి చేయాలి

### నాణ్యతా లోపం తలెత్తకూడదు

### విస్తరణ పనులనున పరిశీలించిన ఎమ్మెల్యే చిరుమర్తి

**నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :** నార్కట్‌పల్లి గ్రామంలో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని స్థినిక శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. మంగళవారం రోడ్డు విస్తరణ పనులను అధికారులతో కలిసి ఆయన పరిశీలించి తగు సూచనలు చేశారు. పను ల్లో ఎలాంటి నాణ్యతాఆ లోపం తలెత్తకూడదని, వాహనాదులకు ఇబ్బందములు కాకుండా సరైన ప్రత్యామ్నాయాలను చూపుతూ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.గ్రామస్థులు ఆయనను కలిసి రోడ్డు విస్తరణ పనులలో భాగంగా రహదారి ఎత్తును పెంచడంతో తమ ఇండ్లు రోడ్డుకు రెండు అడుగులు దిగువకు చేరుతున్నా యని,రోడ్డు ఎత్తును కొద్దిగా తగ్గించాలని ఆయనకు విన్నవించుకున్నారు. ఆయన వెంట ఎంపిటిసి పుల్లెంల ముత్తయ్య,స్థానిక దుకాణదారులు,గ్రామస్థులు తదితరులు ఉన్నారు.



## నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా ఎమ్మెల్యే



**దేవరకొండ, ప్రభాతవార్త :** మరోసారి ఆశీర్వదించండి, నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా అని దేరవకొండ ఎమ్మెల్యే,బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మంగళవారం దేవరకొండ పట్టణంలోని 3వ వార్డు మైనార్టీ మహిళల ఆత్మీయ సమావేశంలోఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్‌తోనే దేవరకొండ మున్సిపాలిటీ అభివృద్ధి జరిగిందని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమంకోసం కృషి చేస్తుందని,పేద ముస్లింలను ఆదుకోవడమే ప్రభుత్వం లక్ష్యం అన్నారు.అదేవిదంగావారి అభివృద్ధి సంక్షేమం కోసం పలు పథకాలు అమలు పరుస్తుందని,5లక్షల రూపాయల వ్యయంతో పట్టణంలో మహిళల జిమ్ ఏర్పాటు చేయను న్నట్లు తెలిపారు. సర్వ మతాల ఆచార సాంప్రదాయాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. మైనార్టీ పిల్లలకోసం రెసిడెన్సియల్ పాఠశాల లు, పేద ముస్లీం యువతుల పెండ్లి కోసం షాదిముబారక్ ,ఉపకార వేతనా లు, ఇమామ్‌లకు, మౌజ్‌లకు గౌరవ వేతనం తదితర సంక్షేమపథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రహత్ అలీ, 3వ వార్డు కౌన్సిలర్ రజియా సుల్తానా, మహ్మద్ రైస్, వేముల రాజు,తౌఫిక్ ఖాద్రి, ఇలియస్ పటేల్, అజిమ్, బొడ్డుపల్లి కృష్ణ, బాబా, తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల తీరును నిరసిస్తూ..జంకుతండా కాలనీవాసుల రాస్తారోకో

మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

మిర్యాలగూడ మండలం జంకుతండాలో దౌర్జన్యంగా పోలీసుల దాడులతో పేదల భూములను లాక్కొనేందుకు ప్రయత్నించడంతో క్రిమిసంహారక మందు తాగి సోమవారం మహిళ ఆత్మహత్య చేసుకోగా ఆగ్రహించిన గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యులతో కలిసి మంగళవారం అద్దంకి-నార్కట్‌పల్లి జాతీయ రహదారిపై వెంకటాద్రిపాలెం గ్రామం వద్ద రెండు గంటలకు పైగా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా అఖిల భారత బంజారా సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి ధీరావత్ స్కైలాబ్‌నాయక్ మాట్లాడుతూ మండలంలోని జంకుతండా గ్రామపంచాయతీ పరిధిలో సర్వే నెంబర్ 65లో ఉన్న ప్రభుత్వ భూమిని ప్రైవేట్ భూమిగా చూపించి పక్కనున్న సర్వేనెంబర్‌కు జోడించి ప్రైవేట్ పట్టా చేయించుకుని గ్రామపంచాయతీ భవనం నిర్మాణానికి పూనుకోవడం తగదన్నారు. పేదల భూములను బలవంతంగా లాక్కోవడం తగదన్నారు. కబ్జాలో ఉన్న గ్రామస్తులను, రైతులను, పట్టాదారులను బలవంతంగా పోలీసులు, రెవిన్యూ అధికారులతో అడ్డు తొలగించి ఆక్రమించుకోవాలనుకోవడం సరైంది కాదన్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని విచారణ జరిపించాలని, అక్రమ పట్టా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్రిక్త పరిస్థితులు, ఆత్మహత్యాయత్నం జరుగుతున్న ప్రస్తుత తరుణంలో బలవంతపు ఆక్రమణలు, పోలీసుల



దౌర్జన్యాలను నివారించాలని సూచించారు. 40 ఏళ్లుగా కబ్జాలో ఉన్న పేదలను బలవంతంగా ఖాళీ చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అశోక్, బిజెపి మండల కార్యదర్శి విజయ్‌నాయక్, హరిచంద్రనాయక్, గుండు, చీనా, రాజేందర్, హీరా, కౌసల్య, రామీ, శారద, రజనీ, సీతాలి, పద్మ తదితరులు పాల్గొన్నారు. సమగ్ర విచారణ అనంతరం గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి పూనుకోవాలని కోరుతూ ఆర్డీఓ, ఎంఆర్ఓ, డిఎస్‌పిలకు వినతిపత్రాలు అందజేశారు.




# వ్యక్తి ప్రాణం తీసిన భూ తగాదాలు

నూతనకల్ 05 ప్రభాతవార్త

భూతగాదాలో వ్యక్తి ప్రాణం కోల్పోయిన సంఘటన మంగళవారం మండల పరిధిలోని ఎర్రపాగు గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన లింగాల వెంకటయ్య, అంజయ్య ఇరువురి అన్నదమ్ముల కుటుంబాల మధ్య భూతగాదాలు బాట పంచాయితీ 20 ఏళ్లుగా కొనసాగుతున్న పంచాయితీ గత ఆదివారం ముత్యాలమ్మ పండుగ సందర్భంగా కుటుంబ సభ్యులు అందరూ హాజరయ్యారు. అదే రోజు ఘర్షణ పడి ఇరువర్గాల మధ్య జరిగిన తీవ్ర ఘర్షణలో 18 మందికి తీవ్ర గాయాలయ్యాయి. కాగా చికిత్స నిమిత్తం 108 వాహనంలో సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. హాస్పటల్లో చికిత్స పొందుతున్న లింగాల ఉప్పలయ్య మంగళవారం ఉదయం మృతి చెందాడు. మృతునికి భార్య, ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. మృతుని తండ్రి అంజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేక తప్పుడు అరోపణలు

## -పట్టా భూమిని దానంగా ఇచ్చాం

మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

మిర్యాలగూడ మండలం జంకుతండా గ్రామంలో కొత్తగా నిర్మించతలపట్టిన పంచాయతీ కార్యాలయం కోసం సర్వేనెంబర్ 45లో తమ సేరుతో పట్టా ఉన్న 5గుంటల భూమిని దానంగా ఇచ్చినట్లు మాలోతు చాప్లీ, కమిలీలు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో గ్రామ సర్పంచ్ రవీందర్‌నాయక్‌తో కలిసి విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు సోమవారం రెవిన్యూ, పోలీస్ అధికారులు యత్నించారు. కాగా గ్రామానికి చెందిన సరోజ అనే మహిళ ఈ భూమి తనదంటూ క్రిమిసంహారకమందు సేవించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఈ ఘటనపై స్పందించిన దాతలు తమకు వారసత్వంగా వచ్చిన భూమిని గ్రామాభివృద్ధి కోసం దానం చేసినట్లు పేర్కొన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీల ప్రొద్బలంతో




తప్పుడు ఆరోపణలు చేయడం సరైంది కాదన్నారు. ఉన్నతాధికారులు స్పందించి భవన నిర్మాణ పనులు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ గ్రామపార్టీ అధ్యక్షులు బిక్షనాయక్‌లున్నారు.

# ఘనంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి

జాజిరెడ్డిగూడెం 05 ప్రభాతవార్త

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా అర్వపల్లిలోని విజ్ఞాన్ పబ్లిక్ స్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు, ఉపన్యాసాలు నిర్వహించారు. అనంతరం పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ విద్యార్థులంతా ఉపాధ్యాయుని, ఉపాధ్యాయుల బోధనలు విని ప్రయోజకులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజర్ వేణుగోపాలరావు, ప్రధానోపాధ్యాయులు వీరచారి, ఉపాధ్యాయులు మహేష్, రమేష్, అర్జున్, చంద్రమౌళి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# విజేత కళాశాలలో జాబ్‌మేళా

మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డికాలనీలో గల విజేతడిగ్రీకళాశాల ఆధ్వర్యంలో ఈనెల 8న ఎంఎస్ఎన్ లేబటరీస్ సహకారంతో మేగాజాబ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెల్ల ధనుంజయ తెలిపారు. మంగళవారం స్థానికంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మంచి అవకాశాలు కొన్ని సందర్భాల్లో మాత్రమే వస్తాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నో జాబ్‌మేళా నిర్వహించి వేలాది మందికి ఉద్యోగాలు కల్పించిన ఘనత తమ విజేత కళాశాలకే దక్కిందన్నారు. హైద్రాబాద్ కేంద్రంగా ఉద్యోగ అవకాశాల గల ఎంఎస్ఎన్ లేబరేటరీ స్‌లో పదవ తరగతిలో 60శాతం మార్కులతో పాస్ అయి, ఇంటర్‌లో బైపిసి, ఎంపిసి, ఒకేషనల్ విభాగాల్లో ఒకేసారి ఉత్తీర్ణత అయిన 2022-23 బ్యాచ్‌లు ఉండాలన్నారు. ఆసక్తి గల విద్యార్థిని విద్యార్థులు ఈనెల 8న కళాశాల ప్రాంగణంలో తమ పాస్‌ఫోటో, ఆధార్‌కార్డు జీరాక్స్, విద్యార్హతల జీరాక్స్‌లతో హాజరుకావాలని ఆయన కోరారు.



# ఫోటో అండ్ వీడియోగ్రఫీ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక, ప్రమాణస్వీకారం

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

యాదాద్రి భువనగిరి యాదగిరిగుట్ట మండల శ్రీలక్ష్మీ నరసింహాస్వామి ఫోటో అండ్ వీడియోగ్రఫీ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. ముఖ్య అతిథులుగా భీమిడి మాధవరెడ్డి జిల్లా అధ్యక్షులు, గౌరవ అధ్యక్షులు యమాల్‌రెడ్డి, కోశాధికారి తాళ్లపల్లి కుమార స్వామి, మరియు యాదగిరిగుట్ట వ్యవస్థాపక అధ్యక్షులు పందిరి రమేష్ గౌరవ సలహాదారు



కందోజు నరసింహాచారి ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట మండల నూతన కార్యవర్గం అధ్యక్షత కార్యదర్శులు ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. అధ్యక్షులు బత్తిని మహేష్ గౌడ్ ప్రధాన కార్యదర్శి రవికిరణ్ చారి కందోజు, కోశాధికారి మాల్గా గణేష్, ప్రధాన ఉపాధ్యక్షులు పసునూరి బస్వరాజు మరియు ఉపాధ్యక్షులు నారా నగేష్, సహాయ కార్యదర్శి ముక్కల రాజు వగ్గు శ్రీకాంత్, ప్రచార కార్యదర్శి స్వర్గం శివ, గుజ్జ నరేష్ మరియు ఫోటోగ్రఫీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

గుండాల ప్రభాతవార్త:



మండలంలోని సుద్దాల గ్రామంలో ఇటీవల నిరుపేద కుటుంబానికి చెందిన యామగాని నరసమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఆమె మృతిపట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సూదగాని హరిశంకర్ గౌడ్ ఆ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసానిస్తూ, తన సుదగాని ఫౌండేషన్ ద్వారా కుటుంబ సభ్యులకు రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సుద్దాల శక్తి కేంద్రం ఇంచార్జ్ యామగాని బాలయ్య బూత్ అధ్యక్షులు ఎర్ర శ్రీను, నాయకులు మారతీ సంపత్, అండెం మల్లారెడ్డి, యమగాని యాదయ్య, గోపయ్య పెద్ద యాదయ్య నాయకులు పాల్గొన్నారు.

# గర్భకోశ వ్యాధుల నివారణ మందుల పంపిణీ

జాజిరెడ్డిగూడెం 05 ప్రభాతవార్త

మండల పరిధిలోని వేల్పుచర్ల గ్రామంలో పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. మండల పశు వైద్యాధికారి డాక్టర్ అర్జున్ సమక్షంలో గోపాలమిత్ర ఆధ్వర్యంలో గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అలాగే ఉచిత నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కర్నాకర్, సూపర్‌వైజర్ శ్రీనివాస్, గోపాలమిత్రలు సురేందర్, లింగయ్య, భవిత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యా సంస్కర్త రాధాకృష్ణన్

మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గొప్ప విద్యాసంస్కర్త అని కెఎన్ఎం ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బిక్షమయ్య అన్నారు. మంగళవారం రాధాకృష్ణన్ జయంతి ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని కళాశాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారతీయ తత్వాన్ని అర్థం చేసుకోవడం ఒక సాంస్కృతిక చికిత్సగా పేర్కొన్న గొప్ప వ్యక్తి రాధాకృష్ణన్ అని కీర్తించారు. ఈ కార్యక్రమంలో వెంకటరమణ, రామిరెడ్డి, నర్సింగ్ కోటయ్య, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి

ఆలేరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:
ఆలేరు నియోజకవర్గంలో ఉన్న ఐదు మండలాలు ఆలేరు, యాదగిరిగుట్ట, మోటకొండూర్, రాజాపేట, గుండాలు కలిపి రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం వైఎస్ఎన్ గార్డెన్‌లో రెవెన్యూ డివిజన్ సాధన సమితి ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. సాధన కమిటీ సభ్యులు ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే 2021 జూన్ 2న స్థానిక గెస్ట్‌హౌస్‌లో ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించి రెండు సంవత్సరాలు కావస్తున్నా నేటికి అధికారికంగా ప్రకటన చేయకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. వెంటనే ఆలేరు రెవెన్యూ డివిజన్ జీవో విడుదల చేయకపోతే అఖిలపక్షం పోరాట సమితి ఆధ్వర్యంలో ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు చెక్క వెంకటేష్, జనార్ధన్, బెజాటి కుమార్, ఇక్కిరి



కుమార్, ఎంఎ ఎగ్బల్, ఎండీ సలీం, వెంకటేష్, మొరిగాడి చంద్రశేఖర్, రవి తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడమే ధ్యేయం: పీఏసీఎస్ ఛైర్మన్

ఆలేరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:
రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడమే ధ్యేయం బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆలేరు పీఏసీఎస్ ఛైర్మన్ మొగులగాని మల్లేష్ అన్నారు. మంగళవారం రోజున ప్రాథమిక సహాయ సహకార సంఘం కార్యాలయంలో రైతులకు గొర్రెల కొనుగోలు, పాడి గేదెల కొనుగోలు దీర్ఘ కాలిక రుణాల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సొసైటీ పరిధిలో రైతులకు క్రాప్ లోన్స్‌తో పాటు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉంటున్నాయని సొసైటీ పరిధిలో ఉన్న రైతులకు అర్హత బట్టి రుణాలు అందజేస్తామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని రైతులు



సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు అరె మల్లేశం, కొట్టె గుమ్ముల విద్యాసాగర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ జూకంటి శంకర్, సీఈఓ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువకుడి బలవన్మరణం

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త
ఎంత చదివినా, ఎన్ని పరీక్షలు రాసినా ఉద్యోగం రావడం లేదని మనస్తాపం చెందిన యువకుడు ఆత్మహత్య చేసుకుని బలవన్మరణానికి పాల్పడిన సంఘటన మండల పరిధిలోని పొట్లపహాడ్ గ్రామంలో సోమవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఎంపిటిసి మేకపోతుల సైదమ్మ సీతారాములు పెద్ద కుమారుడు విక్రమ్(30) 2014లో బిటెక్ పూర్తి చేసి ఉద్యోగాన్వేషణలో ఉన్నాడు. ఇప్పటికే అనేక పోటీ పరీక్షలు రాసి సోమవారం కూడా కోదాడలో నిర్వహించిన మరో పరీక్షల్లో పాల్గొని ఇంటికి వచ్చి ఈసారి కూడా ఉద్యోగం రాదేమోనని మనస్తాపం చెందిన తమ ఇంట్లోని సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని మృతి చెందాడు. గమనించిన తల్లిదండ్రులు వెళ్లి చూసే సరికి అప్పటికే మృతి చెందాడు. మృతునికి గత జూన్ నెలలో దామరచర్లకు చెందిన యువతితో వివాహం నిశ్చయమైంది. నవంబర్ నెలలో వివాహం చేయడానికి తల్లిదండ్రులు నిశ్చయించారు. ఇంతలోనే ఇలా జరగడంతో తల్లిదండ్రులు శోకసంద్రంలో మునిగారు. మృతుడు తన మృతికి ఎవరూ కారణం కాదని సూసైడ్ నోట్ రాసి తన జేబులో పెట్టుకోవడం గమనార్హం. పోలీసులను వివరణ కోరగా తమకు ఎలాంటి ఫిర్యాధు అందలేదని తెలిపారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కుల అందజేత

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



యాదగిరిగుట్ట మండల మైలార్‌గూడెం గ్రామానికి చెందిన అల్లం అమని, కాదురి మీనాక్షీలకు మంజూరి అయిన కళ్యాణ లక్ష్మి చెక్కులను ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గారి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కాదూరి రజిత శ్రీశైలం, పాల సంఘం ఛైర్మన్ బండి రమేష్, వార్డుమెంబర్ గౌడ రామరాజు, దయ్యాల మల్లేష్, పనుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల ఉన్నత పాఠశాలలో టీచర్స్ డే వేడుకలు

రాజాపేట ప్రభాతవార్త:
రాజాపేట మండల కేంద్రంలో బాలికల ఉన్నత పాఠశాల రాజాపేటలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని విద్యార్థినీలు ఉపాధ్యాయులందరినీ పూలమాలలతో, శాలువాతో, చిరు బహుమానంతో సత్కరించి ఘనంగా



నిర్వహించారు. పాఠశాల విద్యార్థినిలందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించి గౌరవించడం పట్ల ప్రధానోపాధ్యాయురాలు మల్లెమాల, ఉపాధ్యాయనీలు తమ సంతోషాన్ని వ్యక్తం చేసి అభినందించారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

సూర్యాపేట రూరల్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త
సూర్యాపేటలోని మినీ ట్యాంకు బండ్ సద్దుల చెరువులో గుర్తు తెలియని మృతదేహం మంగళవారం లభ్యమైనట్లు పట్టణ ఎస్ఐ సైదులు తెలిపారు. ఈ మేరకు స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం



సుమారు 60 ఏళ్ల వయస్సున్న వృద్ధుడి మృతదేహం చెరువులో ఉండడం స్థానికులు గుర్తించి సమాచారం అందించారని తెలిపారు. ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహానికి వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రిలోని మార్చురీకి తరలించినట్లు తెలిపారు. మృతుని ఆచూకీ తెలిస్తే పట్టణ పోలీసులను సంప్రదించాలన్నారు.

## వట్టె జానయ్యయాదవ్ కుటుంబానికి అండగా ఉంటాం

సూర్యాపేట రూరల్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త
వట్టె జానయ్యయాదవ్ కుటుంబానికి అండగా నిలబడతామని బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. మంగళవారం గాంధీనగర్‌లో వట్టె జానయ్య నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ



జానయ్య యాదవ్‌పై అక్రమ కేసులు పెట్టడం మంత్రి జగదీష్‌రెడ్డికి సరికాదన్నారు. జానయ్య యాదవ్ కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్తున్న బిఎస్పీ నాయకులను పోలీసులు అడ్డుకుంటున్నారని, జిల్లా పోలీసులు పనితీరు మార్చుకోవాలన్నారు. 20 సంవత్సరాలకు పైగా తాను కూడా పోలీస్ వృత్తిలో పనిచేసి వచ్చానని ఇలాంటి తీరును మునుపెన్నడూ చూడలేదన్నారు. జానయ్య యాదవ్‌పై పెట్టిన కేసులన్నీ కూడా మంత్రిపై పెట్టే ధైర్యం పోలీసులకు ఉందా అని ఆయన ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో జగదీష్‌రెడ్డి ఓటమి ఖాయమన్నారు. ఈ సమావేశంలో బిఎస్పీ నాయకులు పాల్గొన్నారు.





## ఓటు హక్కుపై పౌరులకు అవగాహన

పెన్‌పహాడ్, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త



మండల పరిధిలోని అనంతారం గ్రామంలో మంగళవారం ఓటు హక్కుపై గ్రామ పౌరులకు అవగాహన కల్పించారు. ఈ స ందర్భంగా గ్రామ సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఓటు హక్కు పౌర హక్కు అన్నారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య భారతావనిలో సగటు మనిషికి రాజ్యాంగం కల్పించిన హక్కు ఓటు హక్కు అని తెలిపారు. నూతన ఓటర్లకు మోడల్ స్కూల్‌లో ఈవిఎంపై ఓటు ఎలా వేయాలో సూచించారు. భవిష్యత్‌లో జరిగే ఎన్నికలలో ఓటు ప్రాధాన్యతను వివరిస్తూ అదే విధంగా ఓటు వేసే విధానాన్ని నూతన ఓటర్లకు అర్థమయ్యే విధంగా విశదీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మామిడి రేవతి పరంధాములు, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగంధర్, జిల్లా నాయకులు మామిడి అంజయ్య, సీనియర్ అసిస్టెంట్ కృష్ణారెడ్డి, నాయకులు పొదిల నాగార్జున, మామిడి పరంధాములు, దంతాల వె ంకటేశ్వర్లు, వార్డు సభ్యులు జినకల నాగార్జున, మామిడి శ్రీకాంత్, నూతన ఓటర్లు పాల్గొన్నారు.

## సీపీఎం మోతె గ్రామశాఖ కార్యదర్శిగా శ్రీనివాస్ ఎన్నిక

మోతె, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:
సీపీఎం పార్టీ గ్రామ కార్యదర్శిగా మోతె మండల కేంద్రానికి చెందిన దోసపాటి శ్రీనివాస్ జరిగిన గ్రామశాఖ జనరల్ బాడీ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో బాధ్యత పెట్టిన ందుకు అందరి అందుబాటులో ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. గ్రామంలో ఉన్న అనేక సమస్యలపై పోరాడుతనన్నారు. నా ఎన్నికకు సహకరించిన సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, సీపీఎం మండల



కార్యదర్శి ములుపురి గోపాల్‌రెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దోసపాటి చిన్న శ్రీను, వెంకన్న, గుంటగాని ఏసు, గురజాల వెంకన్న, జిల్లపల్లి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

ఆత్మకూర్ఎస్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:
మంగళవారం మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పా ఠశాలలో ఉపాధ్యాయ దినో త్సవం ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆత్మ కూర్ఎస్ మండల స్థాయిలో ఎస్‌జీఎఫ్ అండర్ 14 అండర్ 17



విభాగాలలో కబడ్డీ, వాలీబాల్ ఖోఖో ఆటలలో బీసీ గురుకుల ఆత్మకూర్ఎస్ విద్యార్థులు అన్ని పోటీల్లో ప్రథమ బహుమతులు గెలుపొందారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్, సిబ్బంది విద్యార్థులను అభినందించారు. అలాగే జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీలలో గెలుపొందాలని విద్యార్థులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏటీపీ సిహెచ్ రమేష్, డిడబ్ల్యూ శిల్పారాణి, పాఠశాల పీఈటీ లెనిన్, ఉపాధ్యాయ బృందం మొదలగు వారు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

**భువనగిరి, ప్రభాతవార్త :**

గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పోలీసు శాఖ వివిధ అధికారుల ఉత్సవ సమితి సభ్యులు మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ .. నవరాత్రి ఉత్సవాలను యువకులు, ప్రజలు భక్తిశ్రద్ధలతో పోలీసు వారికి సహకరిస్తూ సమయపాలన పాటిస్తూ ఉత్సవాలు నిర్వహించుకోవాలని అన్నారు. అదేవిధంగా భువనగిరి గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు పట్నం కపిల్ మాట్లాడుతూ .. బాలగంగాధర్ తిలక్ స్ఫూర్తితో హిందువుల్లో ఐక్యత చైతన్యం గురించి గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవాలని సెప్టెంబర్ 18 వినాయక చవితి సెప్టెంబర్ 27న నిమజ్జనం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పట్టణ సీఐ సుధీర్‌చంద్ర, అర్జునయ్య, ఇరిగేషన్ రవీందర్‌నరేష్, మున్సిపల్ ప్రసాద్, ఈఎల్‌సీ అనంతరెడ్డి, వివిధ శాఖల అధికారులు, భువనగిరి గణేశ సమితి



సభ్యులు ఆకుల మహేందర్, రాళ్లబండి కృష్ణచారి, కనుకుంట్ల రమేష్, కాట్కమోజు ఉషాకిరణ్, శ్రీశ్రీనివాస్, గోస కొండల్, గొల్లల శ్రీనివాస్, కొంచెం రాజు, నామోజు రాజుచారి, ఈసా ఆనంద్, శ్రీశైలం, సంతోష్, మల్లేష్, వెంకటేష్, వివిధ పంటపాలెం నిర్వాహకులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన మహనీయుడు డా.సర్వేపల్లి రాధాకృష్ణన్

**మోటకొండూర్, ప్రభాతవార్త :**

ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన మహనీయుడు డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ అని ప్రధాన ఉపాధ్యాయులు రఘురాంరెడ్డి, కోరకటికంటి వినోద్‌కుమార్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండళవారం డా.సర్వేపల్లి రాథాకష్ణ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పలువురు ఉపాధ్యాయులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులకు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ .. గురువు అంటే చీకటిని తొలగించి వెలుగుల నింపేవాడని, అందుకే భారతీయ పరంపర గురుకు గొప్ప స్థానాన్ని కల్పించిందని, ఆ గౌరవాన్ని నిలుపుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, నేటి ఉపాధ్యాయులు సర్వేపల్లిని ఆదర్శంగా తీసుకుని బాలలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని, పిల్లల భవితవ్యాన్ని తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల తరువాత స్థానం గురువుదేనని తెలిపారు. గురువుకు దైవత్వాన్ని ఆపాదించాయి. మాతృదేవోభవ, పితృతదేవోభవ, ఆచార్యదేవోభవ అందుకే తల్లిదండ్రులు



తరువాత అంతటి గొప్ప స్థానాన్ని గురువుకు భారతీయ సమాజం కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్‌రెడ్డి, భాగ్యశ్రీ, విశ్వరూపం, కరుణాకర్, శ్రీనివాస్, సత్యనారాయణ, బృందం, విద్యార్థులు, పాల్గొన్నారు.

# దొడ్డి కొమరయ్య సినిమా నిర్మాణ జిల్లా కమిటీ చైర్మన్‌గా శెట్టి బాలయ్యయాదవ్

**భువనగిరి, ప్రభాతవార్త :**

ప్రముఖ తెలంగాణ సాయుధ పోరాట యోధుడు శ్రీదొడ్డి కొమురయ్య జీవిత చరిత్రపై ప్రముఖ దర్శకుడు సేనాపతి తీసే చిత్ర నిర్మాణ కమిటీ అధ్యక్షులుగా టీఆర్ఎస్ నాయకులు శెట్టి బాలయ్య యాదవ్‌ను ఎన్నుకున్నారు. చిత్ర నిర్మాణంలో భాగంగా దర్శకుడు సేనాపతి కథను సేకరించడానికి తెలంగాణ జిల్లాలో పర్యటిస్తున్న నేపథ్యంలో మంగళవారం వివిధ కుల సంఘాల నాయకులతో సమావేశం అయ్యారు. తాడిత, పీడిత ప్రజల పక్షాన భూ స్వాములకు దొరలకు పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాటం చేసిన దొడ్డి కొమరయ్య జీవిత చరిత్రపై తీసే సినిమాకు తమ వంతు సహకారం సలహాలు, సూచనలు అందిస్తామని దర్శకుడు సేనాపతికి తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిదిగా మందల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సంచారజాతుల తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ జెల్లి యాదగిరిరావు, హాజరు కాగా స్థానిక జడ్పీటీసీ బీరు మల్లయ్య, స్థానిక ఎంపీపీ వెంకటస్వామి, ,అతికం లక్ష్మీనారాయణగౌడ్, పుట్ట వీరేశం యాదవ్, తాడూరి అంజయ్య, బొంత సుధాకర్, బెల్లి చంద్రశేఖర్‌యాదవ్, వార్డు కౌన్సిలర్ సంగిరెక్కల స్వామి, వడ్డిచెర్ల కృష్ణయాదవ్, తాళ్ళ కిరణ్‌కుమార్,



ధరావత్ రవినాయక్, సంతోష్‌నాయక్, ఆవుల వెంకటయ్య, తదితర సంఘ నాయకులు పాల్గొన్నారు. వక్తలు మాట్లాడుతూ .. దొడ్డి కొమరయ్య జీవిత విశేషాల గురించి తమ ప్రసంగంలో తెలియజేస్తూ ఈ చిత్రాన్ని తెలంగాణ వాతావరణంలో తెలంగాణ సంప్రదాయాలు కలలు ఉట్టిపడే విధంగా ముందు తరాల వారికి ప్రేరణగా నిలిచే విధంగా నిర్మించాలని దర్శకుడు ఎం.సేనాపతిని కోరారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రధానం

**గుండాల, ప్రభాతవార్త :**



గుండాల మండలంలోని వెల్మజాల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహింస్తున్న పానుగంటి యాదగిరి జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావంతో విధులు నిర్వహించి విద్యార్థులు ఆదరాభిమానాలు చూరగొన్నప్పుడే సమాజంలో మంచి గుర్పింపు లభిస్తుందని అన్నారు. ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైన యాదగిరిని స్థానిక ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్, జడ్పిటీసి కోల్కొండ లక్ష్మి రాములు, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి ఖలీల్, వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్‌రెడ్డి, పిఆర్టియు జిల్లా కార్యవర్గ సభ్యులు జంపాల రాజు, గోడుగు బాలరాజులు, కూరెళ్ళ రవి వీరేశములు హర్షం వ్యక్తం చేశారు.


# ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలి

**గుండాల, ప్రభాతవార్త :**



గుండాల దేశవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసి, నిరుద్యోగ భృతి ఇవ్వాలని సిపిఎం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. మంగళవారం సిపిఎం జాతీయ కమిటీ పిలుపు మేరకు గుండాల మండల కమిటీ ఆధ్వర్యంలో మండల తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలిపి తహశీల్దార్ జలజ కుమారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మద్దెపురం రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర యువతకు ఇస్తామన్న నిరుద్యోగ భృతి కోసం వెంటనే ప్రభుత్వ ఉత్తర్వులను జారీ చేయాలని డిమాండ్ చేశారు...ఈ కార్యక్రమంలో సపిఎం గుండాల మండల కమిటీ సభ్యులు పోతరబోయిన సత్యనారాయణ, ఎండి, ఖలీల్, అంజయ్య, సైదులు, సోమయ్య పాల్గొన్నారు.

## యాద్రాద్రి భువనగిరి వార్త



# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**వలిగొండ ప్రభాతవార్త:**



సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని లోతుకుంట గ్రామంలో గల మోడల్ స్కూల్‌లో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ రాము మాట్లాడుతూ.. గురువు యొక్క ప్రాధాన్యతను గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని ఆటల పోటీలను నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కనకదుర్గ రమేష్, వెంకటేశం, ప్రవీణ్, మహేందర్, ఐలయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోచంపల్లిలోని యూపీఎస్ ముక్తాపూర్‌కు అరుదైన బిరుదు

**భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :**



డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని యాదాద్రి భువనగిరి జిల్లాలో గురుపుజోత్సవ కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ తరుణంలో పోచంపల్లి మండలంలోని యూపీఎస్ ముక్తాపూర్‌లో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న కచనపల్లి రవికాంత్‌ను ఆలేరు ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిచే జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, జడ్పీచైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన సర్పంచ్ యాదయ్య

**మోత్కూరు, ప్రభాతవార్త :**



మోత్కూరు మండలం పాలడుగు గ్రామ ప్రాథమికోన్నత పాఠశాల నందు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా తమ పాఠశాల ఉపాధ్యాయులను గ్రామసర్పంచ్ మర్రిఎల్లి యాదయ్య ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ .. తల్లిదండ్రులు వంటి ప్రత్యక్షదైవాల తరువాత స్థానం గురువులదేనని, చిన్న నాటి నుండి విద్యతో పాటు మానవ సమాజ విలువలు, వ్యక్తిగత జీవన నైపుణ్యాలు నేర్పే పితృ సామనులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గడిగల మురళీధర్, ఉపాధ్యాయులు జబీనా, నర్సయ్య, అశోక్, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 12న అదనపు జిల్లా కోర్టు ప్రారంభం

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

హుజూర్‌నగర్‌కు నూతనంగా మంజూరు కాబడిన అదనపు జిల్లా కోర్టును సెప్టెంబర్ 12న వర్చువల్ పద్దతిన ప్రారంభించేందుకు తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి మంగళవారం అనుమతులు మంజూరు చేసినట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సాముల రాంరెడ్డి, అధికార ప్రతినిధులు కాల్వ శ్రీనివాసరావులు మంగళవారం విలేకరులకు తెలిపారు. ఈ మేరకు తెలంగాణ హైకోర్టు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రిజిస్ట్రార్ నందికొండ నర్సింగరావు ఉత్తర్వులు జారీ చేసినట్లు వారుతెలిపారు. ప్రారంభోత్సవ ఏర్పాట్ల గురించి చర్చించుటకు బుధవారం ఉదయం సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేసినట్లు వారుతెలిపారు. కాగా అదనపు జిల్లా కోర్టు ప్రారంభోత్సవానికి హైకోర్టు న్యాయమూర్తులు అనుమతులు జారీ చేయడం పట్ల న్యాయవాదులు సంతోషం వ్యక్తం చేశారు.






## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 5 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలానికి చెందిన పలువురు ఉపాధ్యాయులు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగాసూర్యపేట జిల్లా కేంద్రంలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో అవార్డులు స్వీకరించారు. దిర్శించర్ల, సోమవారం ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కట్ట మాదవి, బడావత్ సైదులు, చింతకుంట్ల జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ఫిజిక్స్ ఉపాధ్యాయునిగా పని చేస్తున్న మట్టి కొండయ్యలను జిల్లా మంత్రి జగదీష్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, జడ్‌పి చైర్మన్ గుజ్జ దీపిక యుగంధర్, మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణలు శాలువాలతో సన్మానించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు పొందడం పట్ల పిఆర్‌టియు నేరేడుచర్ల మండల అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి దీప్లానాయక్, పిఎస్‌యుటిఎఫ్ నేరేడుచర్ల మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై.కృష్ణయ్య,బి.అక్కయ్యబాబు, ఉపాధ్యాయులు ఎన్.నర్సింహారావు, కట్ట వెంకటేశ్వర్‌రావు, బి.వెంకట నర్సయ్య, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మొరిపిరాల పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం


ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :



మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల మొరిపిరాలలో ప్రధానోపాధ్యాయులు యాస పద్మారెడ్డి అధ్యక్షతన ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ దేవేళ్ళ శ్రీధర్ మాట్లాడుతూ .. అజ్ఞానం అనే అంధకారంను తొలగించే గురువుల ప్రాధాన్యతను కొనియాడుతూ శాలువాలతో, పూలమాలలతో ఉపాధ్యాయులందరిని సత్కరించారు. ప్రత్యేకంగా మొరిపిరాల పాఠశాల నుండి జిల్లా స్థాయికి ఉత్తమ ఉపాధ్యాయుడిగా జాకంటి కర్ణాకర్ ఎంపిక కావడం సంతోషం అని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అశోక్, సుజాత, నాగలున, సత్యం, గ్రామపెద్దలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## యాదాద్రీశుని సేవలో ప్రముఖులు

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని మంగళవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రాలయ శాసనసభ్యులు వై.బాలనాగిరెడ్డిలు వేరువేరుగా దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన అధికారులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. అంతరాలయంలో ప్రత్యేక పూజల అనంతరం వేదపండితులు వేదాశ్వీరచనం అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు శ్రీస్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు.

## సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆశయాలను సాధించాలి

ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు టి.గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రప్రథమ ఉపరాష్ట్రపతి దివంగత సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆశయాలను సాధించాలని పేర్కొన్నారు. పాఠశాలలోని రాధాకృష్ణన్ విగ్రహానికి ప్రధానోపాధ్యాయులు,ఎస్ఎంసీ చైర్మన్ కోరె బీరప్ప పూలమాలలు సమర్పించారు. అనంతరం విద్యార్థులు గౌరవపూర్వకంగా ఉపాధ్యాయులందరిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని రాధాకృష్ణన్‌కు నివాళులు అర్పించారు.

## ఘనంగా హనుమా చాలీసా పారాయణములు

మేళ్ళచెరువు సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో శ్రావణ మంగళవారం సందర్భంగా హనుమాచాలీసా పారాయణములు అత్యంత ఘనంగా జరిగాయి. సింధూరంతో స్వామివారిని అలంకరించి తమలపాకులతో అర్చనలు, అభిషేకములు, హారతులు, గుడిసేవలు ఘనంగా జరిగాయి. శ్రావణ మంగళవారం సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో, దేవాలయాలలో, సిమెంట్ పరిశ్రమల కాలనీలలో మంగళ గౌరీదేవి వ్రతాలు శాస్త్రోక్తంగా వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, భానుకిరణ్‌శర్మ, సురేంద్రశర్మ, ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సీటు సాధించిన ఇందూరి లోహితరెడ్డి

చింతలపాలెం సెప్టెంబర్ 5 ప్రభాతవార్త



మండల పరిధిలోని దొండపాడు గ్రామానికి చెందిన ఇందూరి లోహితరెడ్డి నీట్ పరీక్షల్లో 457 మార్కులు సాధించి వరంగల్‌లోని ప్రతిమ రిలీఫ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ కాలేజీనందు ఉచితంగా ఎంబిబిఎస్ సీటు సాధించింది. ఈమె విద్యాభ్యాసం 1నుండి 10వ తరగతి వరకు కోదాడలోని శ్రీచైతన్య స్కూల్‌లో చదివి 10/10 మార్కులు సాధించింది. శ్రీచైతన్య కాలేజ్ హైద్రాబాద్‌లో ఇంటర్మీడియట్ చదివి 980 మార్కులు సాధించింది. ఫ్రీ ఎంబిబిఎస్ సీటు సాధించినందుకు గ్రామ పెద్దలు, పలువురు అభినందనలు తెలిపారు.

## ముచ్చటగా మూడోసారి గొంగిడి సునీతదే గెలుపు

గుండాల, ప్రభాతవార్త :



గుండాల ఆలేరు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా మూడవసారి గొంగిడి సునీత మహేందర్‌రెడ్డికి అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ నియోజకవర్గాన్ని సస్యశ్యామలంగా తీర్చిదిద్దేందుకు రోడ్లు భవనాలు మంజూరు చేయడంతో పాటు సాగునీటి వనరులను రప్పించారన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ఈ ప్రాంతం మీద దృష్టి కేంద్రీకరించి అన్ని రకాలుగా అభివృద్ధి చేశారని, దీని గురించిన ప్రజలు తండోపతండాలుగా ఆత్మకూరు, గుండాల, రాజేపేట, తుర్కపల్లి మండలాల నుండి గ్రామల గ్రామలె వివిధ పార్టీలకు రాజీనామాలు చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సంఘీ వేణుగోపాల్, మాజీ జెడ్పిటీసీ మందడి రామకృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్ రెడ్డి, సర్పంచ్‌లు దార సైదులు, సంఘ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉజ్వల భవిష్యత్‌కు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలి

నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు బుద్ద శ్రీనివాస్‌గుప్త సూచించారు. వాసవిక్లబ్ వ్యవస్థాపకులు, దివంగత కెసి.గుప్తా వారోత్సవాలలో భాగంగా సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేరేడుచర్ల వాసవి వనితా క్లబ్‌ల సౌజన్యంతో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా 9, 10 తరగతి విద్యార్థినీ విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులు చిన్నతనం నుండే విలువలను, నైపుణ్యాన్ని పెంచుకోవాలన్నారు. పాఠ్యాంశాలను కష్టపడి కాకుండా ఇష్టపడి అభ్యసించాలన్నారు. సాధనతోనే విజయాలు లభిస్తాయన్నారు. అనంతరం బుద్ద శ్రీనివాస్‌గుప్తను పాఠశాల ఉపాధ్యాయ బృందం, వాసవి వనితాక్లబ్ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవి వనితాక్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలత కోటేశ్వరరావు, గజ్జల కోటేశ్వరరావు, పాలిశెట్టి సంధ్య, కందిబండ శ్రీనివాసరావు, ఊటుకూరు నటరాజ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు కురువెళ్ల శ్రీనివాసరావు, శౌరి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణిలో ఘనంగా గురుపూజోత్సవం

నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

నేరేడుచర్లలోని కృష్ణవేణి పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా గురుపూజోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను పూలమాలలతో, శాలువాలతో సన్మానించారు. కేక్ కట్ చేసి గురువులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలక శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్లు గడ్డం జగన్‌మోహన్‌రెడ్డి, కట్ట నళిని, మురారిశెట్టి రమేష్, ఉపాధ్యాయులు లతా, పద్మ, రవీందర్‌రెడ్డి, దీప్తి, సైదా హుస్సేన్‌లు పాల్గొన్నారు.

# కొత్త ఓటర్ల ధరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

## -స్థానిక సంస్థల కలెక్టర్ వీరారెడ్డి

*భువనగిరి, ప్రభాతవార్త :*

ప్రత్యేక ఓటరు నమోదు శిభిరాల ద్వారా అందిన ధరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జీ.వీరారెడ్డి బూత్ లెవెల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన యాదగిరిగుట్ట తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి బూత్ లెవెల్ అధికారులతో మార్పులు, చేర్పులు, తొలగింపులకు సంబంధించిన ఫాం 6,7,8 వివరాలను తెలుసుకున్నారు. బూత్ లెవెల్ అధికారులు ఇంటింటికి తిరుగుతూ ఓటరు జాబితాలో పేర్లు లేని వారిని గుర్తించి ఓటరుగా నమోదు చేయాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు, మార్పులు, చేర్పులకు



సంబంధించిన ధరఖాస్తు ఫారంలను వెంట ఉంచుకోవాలని, ఓటరు జాబితాలో పేర్లు తొలగించే విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, మరణించిన వారి మరణ ధృవీకరణ పత్రాన్ని కుటుంబసభ్యుల నుండి సేకరించి పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట తహసిల్దార్, బూత్ లెవెల్ అధికారులు ఉన్నారు.

---

# పేదింటి ఆడబిడ్డలకు కొండంత అండ కళ్యాణలక్ష్మి పథకం

*నాగారం 05 ప్రభాతవార్త*

పేదింటి ఆడపిల్లలకు కొండంత అండగా కళ్యాణలక్ష్మి పథకం ఉందని తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. మంగళవారం నాగారం మండల కేంద్రంలోని రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పేదింటి ఆడపిల్లల తల్లిదండ్రులు ఆడపిల్ల పెండ్లి చేసేటప్పుడు ఎంతో కొంత సహాయం చేయాలని సదుద్దేశంతో సిఎం కెసిఆర్ తీసుకొచ్చిన పథకమే కళ్యాణలక్ష్మి పథకం అని అన్నారు. అన్ని వర్గాల ప్రజల కష్ట సుఖాలు తెలుసుకొని వారిని ఆర్థికంగా బలోపేతం చేయడం కోసం సిఎం కెసిఆర్ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. ఇలాంటి మంచి పనులు చేస్తున్న సిఎం కెసిఆర్‌కు ప్రజలు ఎల్లప్పుడు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆయా గ్రామాలకు విడుదలైన 72 కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కూరం మణి



వెంకన్న, తహసీల్దార్ బ్రహ్మయ్య, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కల్లెట్లపల్లి ఉప్పలయ్య, రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్ గుండగాని అంబయ్య, మండల నాయకులు కిరణ్, ఆంజనేయులు, బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డలకు వరం కళ్యాణలక్ష్మి

*జాజిరెడ్డిగూడెం 05 ప్రభాతవార్త*



కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పేదింటి ఆడబిడ్డలకు వరం లాంటిదని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. మంగళవారం శ్రీరామ ఫంక్షన్‌హాల్‌లో 44 మంది లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద కుటుంబాల ఆడబిడ్డల కోసం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ లాంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శమన్నారు. ఎంపిపి రేణుక లక్ష్మినర్సయ్య యాదవ్, జడ్పిటిసి వీరప్రసాద్ యాదవ్, తిరుమలగిరి మార్కెట్ చైర్మెన్ స్రవంతి సతీష్‌కుమార్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సోమేష్‌గౌడ్, తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు, సర్పంచ్ బైరబోయిన సునిత రామలింగయ్య, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరం

*జాజిరెడ్డిగూడెం 05 ప్రభాతవార్త*



సిఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరం లాంటిదని బిఆర్ఎస్ జిల్లా నాయకులు మొరిశెట్టి ఉపేందర్ అన్నారు. ఇటీవల అనారోగ్యానికి గురైన జాజిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన నిమ్మల సుక్కమ్మకు రూ.48 వేల రిలీఫ్ ఫండ్ చెక్కును మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొప్పుల సోమిరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు పొన్న హరిప్రసాద్, కార్యదర్శి కోటమర్తి మల్లయ్య, పెద్ది శ్రీనివాస్, నిమ్మల యాదయ్య, నర్సింగ వెంకన్న, లోడంగి నాగరాజు, వెంకన్న, నాగరాజు, వార్డు సభ్యులు యాగానందం, సురేష్, రామ్మూర్తి, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## చేయూతనిద్దాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

*శాలిగౌరారం 05 ప్రభాతవార్త*



శాలిగౌరారం గ్రామానికి చెందిన తాందారి లింగయ్య వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు తాందారి వెంకటేష్-శ్రీవాణి సహకాంతో సూర్యాపేట అపూర్వ దివ్యాంగుల రెసిడెన్షియల్ పాఠశాలలో చేయూతనిద్దాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానంతో పాటు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చేయూతనిద్దాం ఫౌండేషన్ చైర్మెన్ కారుపాటి అంబేద్కర్, జనరల్ సెక్రటరీ ఓగోటి లవకుమార్, ట్రెజరర్ సాయికుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ అజయ్, విక్రమ్, మందుల అజయ్ కుమార్, హరికృష్ణ, సాయి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

*శాలిగౌరారం 05 ప్రభాతవార్త*




ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శాలిగౌరారంలోని జె.ఎం.జె ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేశారు. ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి జానయ్య, ప్రిన్సిపాల్ వెంగళి జానయ్య, అబ్దుల్ సలాం, శివశంకర్, ఖాజా, యాదయ్య, రాజాలు, సుధాకర్, వెంకటమ్మ, సువర్ణ, నాగలక్ష్మి, ఉమా, మౌనిక, అఫ్రీన్, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.




## మైనార్టీలకు రూ.లక్ష చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

*అడ్డగూడూరు 05 ప్రభాతవార్త*



తిరుమలగిరి మున్సిపాల్టీ కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ నూరు శాతం సబ్సిడీతో ముస్లిం మైనార్టీ కార్పోరేషన్ ద్వారా అడ్డగూడూరు గ్రామానికి చెందిన షమీమ్ ఉన్నీసా బేగంకి మంజూరైన లక్ష రూపాయల చెక్కును అందజేశారు. అనంతరం మండల పరిధిలోని డి.రేపాక గ్రామానికి చెందిన మాజీ పాల సంఘం చైర్మెన్ బుడిగె రఘు యాదవ్, సోమయ్య, ముక్కాముల మల్లేష్‌లను గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు మాజీ మార్కెట్ చైర్మెన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్, సర్పంచ్ త్రివేణి దుర్గయ్య, నాయకులు చలపతిరెడ్డి, వీరన్న, అరవింద్, జహంగీర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

*నూతనకల్ 05 ప్రభాతవార్త*



వైద్య నిమిత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రియాంక అన్నారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మిక తనిఖీ చేసి మాట్లాడారు. వర్షకాలంలో వాన తీవ్రత ఉండి అనేక వ్యాధులు ప్రబలుతున్న సమయంలో ఆరోగ్య కేంద్రంలో పరిశుభ్రతను పాటించాలని సూచించారు. రోగులకు వైద్య సిబ్బంది చేస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. రోజుకు 100కు పైగా ఓపిలతో పాటు ప్రసవాల సంఖ్యను కూడా పెంచాలని ఆదేశించారు. వారి వెంట ఎంపిపి భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి, సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి, ఎంపిడిఓ ఇందిరా, రెవెన్యూ ఇన్స్‌ఫెక్టర్ సుప్రజారెడ్డి, మండల వైద్య అధికారిణి అశ్రిత, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

*జాజిరెడ్డిగూడెం 05 ప్రభాతవార్త*




ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్ఎఫ్ఎల్ ప్రదానోపాధ్యాయులుగా జాజిరెడ్డిగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రదానోపాధ్యాయులు సాటిక సుధాకర్, ఉత్తమ ఉపాధ్యాయునిగా జాజిరెడ్డిగూడెం మండల పరిషత్ పాఠశాల ఉపాధ్యాయుడు చొల్లేటి వెంకటేశ్వర్లును శాలువాతో సన్మానించారు.

# డాన్‌బోస్కో కళాశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**చండూరు,5సెప్టెంబర్,ప్రభాతవార్త:**
చండూరు మున్సిపాలిటీలో గల డాన్‌బోస్కో జూనియర్ కళాశాలలో గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ప్రిన్సిపాల్ బాలశౌరి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫాదర్ రాజేష్ మాట్లాడుతూ విద్యార్థులు, ఉపాధ్యాయుల బంధం గొప్పదని అన్నారు.విద్యార్థులకు ఉపాధ్యాయులు మార్గదర్శకులని, వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే ఉపాధ్యాయుల లక్ష్యం అన్నారు. ప్రిన్సిపాల్ బాలశౌరి మాట్లాడుతూ డాన్‌బోస్కో విద్యాసంస్థ అంతర్జాతీయ విద్యాసంస్థలని ఈ సంస్థలద్వారా విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందిస్తూ నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యా యులను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వినోద్‌కుమార్, రమేష్, టిఎస్ చారి,శ్రీనివాస్, కిరణ్‌కుమార్, కృష్ణయ్య, మహమూద్, అనిత, మధుర,రజిత,ఫాదర్ నరేష్, మల్లెపల్లి ఐఐటి కళాశాల ప్రిన్సిపాల్ ,ఫాదర్ బాల కిషోర్,తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు వార్త



## పుట్టల భాస్కర్‌ను పరామర్శించిన ఎంఎల్‌ఎ

**వేములపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**



వేములపల్లి మండల కేంద్రానికి చెందిన మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పుట్టల భాస్కర్ గత కొంత కాలంగా అనారోగ్య సమస్యలతో బాధ పడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందు తున్నారు. విషయం తెలుసుకున్న మిర్యాలగూడ ఎంఎల్‌ఎ నల్ల మోతు భాస్కర్‌రావు మంగళవారం నిమ్స్ ఆస్పత్రికి చేరుకుని పుట్టల భాస్కర్‌ను పరామర్శించారు. అనంతరం మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. ఈకార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ వేములపల్లి మాడ్గులపల్లి మండల అధ్యక్షులు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, పాలుట్ల బాబయ్య, వేములపల్లి గ్రామపంచాయితీ సర్పంచ్ చిర్రమల్లయ్య యాదవ్, నాయకులు నిమ్మల నవీన్‌రెడ్డి, అమిరెడ్డి శేఖర్‌రెడ్డి, పుట్టల సత్యవతి, పుట్టల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చినమాట నిలబెట్టుకున్న సిఎం

### ...సిఎం కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం



**చండూరు,5సెప్టెంబర్,ప్రభాతవార్త:**
నియోజకవరనగ ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామి ప్రకారం చండూరు మండలాన్ని రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈసందర్భంగా మండల ప్రజలు,బిఆర్‌ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ, సిఎం కెసిఆర్ కృతజ్ఞతలు తెలుపుతూ మంగళవారం చండూరులో పట్టణ అధ్యక్షుడు భూతరాజు దశరథ అధ్యక్షతన కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.అదేవిదంగా రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, గ్రంధాలయ చైర్మన్ తేలుకుంట్ల రాజ కుమారి శేఖర్, కౌన్సిలర్ అన్నెపర్తి శేఖర్, చొప్పరివారిగూడెం సర్పంచ్ చొప్పరి అనురాధ వెంకన్న, బిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎత్తపు మధు సూదన్‌రావు,మండల యువజన సంఘం అధ్యక్షులు ఉజ్జిని అనిల్‌రావు, మొగుదాల వెంకన్న, పున్న ధర్మేందర్, వివిద వార్డు అధ్యక్షులు, ముఖ్య నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి, పొంగులేటిని కలిసిన చొక్కయ్యగౌడ్

**వేములపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**




భువనగిరి పార్లమెంటు సభ్యుడు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ స్టార్ క్యాంపెయినర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను మంగళవారం హైదరాబాద్‌లో ఐఎన్‌టియుసి తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి బంటు చొక్కయ్య గౌడ్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్భంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న జనాదరణ తదితర అంశాలపై చర్చించారు. రానున్న ఎన్నికల్లో బిసిలకు సముచిత స్థానం కల్పించాలని కోరారు.

## మధ్యాహ్న వంట కార్మికుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

### .... నూనె రామస్వామి

**చందంపేట,5సెప్టెంబర్,ప్రభాతవార్త:**



మధ్యాహ్న భోజన వంట కార్మికుల పెండింగ్ బిల్లులు విడుదల చేసి కార్మికులను ఆదుకోవాలని ఏఐటియుసి నల్లగొండ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి అన్నారు. మధ్యాహ్న భోజన కార్మిక సంఘం రాష్ట్ర కమిటి పిలుపు మేరకు మంగళవారం మండల విద్యాధికారి కార్యాలయంలో కార్మి కులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామస్వామి మాటా డుతూ గత సంవత్సరం కార్మికుల పెండింగ్ బిల్లులు,వేతనాలు నేటి వరకు చెల్లించలేదని, అదేవిదంగా ఈ సంవత్సరం నాలుగునెలల వేతనాలు ఇవ్వలేదని ,అప్పులు తెచ్చి వంట చేయాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. పెరిగి ధరలకు అనుగుణంగా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇచ్చే అరకొర వేతనాలు అవికూడా సరైన సమయానికి ఇవ్వకపోవడంతో ఇబ్బం దులు పడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. వెంటనే పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని లేని పక్షంలో ఈ నెల 20నుండి రాష్ట్ర వ్యాప్త సమ్మెలోకి వెళుతున్నామని అన్నారు.ప్రభుత్వం స్పందించి వెంటనే వేతనాలు,పెండింగ్ బిల్లులు చెల్లించాలనికోరారు. ఈ కార్యక్రమంలో కార్మికులు లక్ష్మయ్య, లింగమ్మ, వెంకటమ్మ, సాయిలు, అలివేలు, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

### ఎంఎల్‌ఎ భాస్కర్ రావు సహకారంతో రూ.10లక్షల ఎల్‌ఓసి

**మాడ్గులపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం అని మాడ్గులపల్లి మండల అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య, నాయకులు నిమ్మల నవీన్‌రెడ్డిలు అన్నారు. మాడ్గులపల్లి మండలం ఇస్కబావిగూడెం గ్రామానికి చెందిన మంచికంటి వెంకటమ్మ గత కొద్దిరోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చేరడం జరిగింది. చికిత్సకు అవసరమైన ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు పడుతున్న విషయం స్థానిక బిఆర్‌ఎస్ నాయకులు ఎంఎల్‌ఎ దృష్టికి తీసుకుని రాగా వెంటనే స్పందించిన ఎంఎల్‌ఎ నల్లమోతు భాస్కర్‌రావు చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.10లక్షలు మంజూరు చేయడం జరిగింది. ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన ఎల్‌ఓసిని బిఆర్‌ఎస్‌పార్టీ మండల అధ్యక్షులు పాలుట్ల బాబయ్య, నాయకులు నిమ్మల నవీన్‌రెడ్డిలు మంగళవారం ఆస్పత్రికి వెళ్లి అందజేశారు. ఈసందర్భంగా వెంకటమ్మతోపాటు కుటుంబ సభ్యులు ఎంఎల్‌ఎ నల్లమోతు భాస్కర్‌రావుకు జన్మాంతం రుణపడి ఉంటామని ధన్యవాదాలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో మంచికంటి శ్రీనివాస్‌రెడ్డి, మంచికంటి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిభిరం

**చండూరు,5సెప్టెంబర్,ప్రభాతవార్త:**
చండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రక్తదాన శిభిరాన్ని మంగళవారం ఎంపిపి పల్లె కళ్యాణి రవి ప్రారంభించారు. మండల వైద్యాధికారి మాస రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో యువత స్వఛ్చంధగా రక్తదానం చేశారు.ఈ సందర్భంగా ఎంపిపి వారిని అభినందించారు. కార్య క్రమంలో డిప్యూటి డిఎంహెచ్‌వో వేణుగోపాల్‌రెడినడ, డాక్టర్ సంధ్య బ్లెస్సి,సూపర్వైజర్లు నరసింహారావు, వెంకటరమణ, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.



## ముదిరాజ్ కులస్తులకు టికెట్ కేటాయించకపోవడం బాదాకరం

### – ముఖ్యమంత్రి కెసిఆర్ పునరాలోచన చేయాలి

### ముఖ్య కార్యకర్తల సమావేశంలో వెలుగు రవి ముదిరాజ్ వ్యాఖ్యలు

**మునుగోడు సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**
బిఆర్‌ఎస్ పార్టీ ఇటీవల ప్రకటించిన ఎమ్మెల్యే అభ్యర్థులలో రాష్ట్ర వ్యాప్తంగా ముదిరాజ్ కులస్తులకు ఒక టికెట్ కూడా కేటాయించకపోవడం బాధాకరమనిముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు వెలుగు రవి ముదిరాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మండలకేంద్రంలో మనీ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన రాష్ట్ర ముఖ్య మంత్రిని విమర్శించారు. మునుగోడు నియోజకవర్గ టికెట్‌పై పునరాలోచన చేయాలన్నారు. ముదిరాజ్‌లపై వివక్షత వీడి బిఆర్‌ఎస్ పార్టీ మునుగోడు ఎమ్మెల్యే టికెట్ ముదిరాజ్‌లకు అవకాశం కల్పించాలన్నారు. మునుగోడులో ముదిరాజ్‌ల ఓట్లు 33,500లు ఉన్నాయని రాష్ట్రవ్యాప్తంగా ప్రభావం చూపితే బిఆర్‌ఎస్‌కు ఓటమి తప్పదన్నారు. నియోజకవర్గ ముదిరాజ్‌లంతా పార్టీలకతీతంగా సమాయత్తం కావాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలో నియోజకవర్గ ముదిరాజ్‌ల ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేస్తామనా న్నరు. పార్టీలకతీతంగా బిసి, ఎస్సీ,ఎస్టీ కులాలను కలుపుకొని ఉమ్మడి అభ్యర్థిని ఎన్నికలలో నిలపాలని ఆత్మీయ సమ్మేళనంలో తీర్మానించారు. ఈ కార్య క్రమంలో కాయత వెంకన్న ముదిరాజ్, జెట్టి గణేష్ ముదిరాజ్, వనం లింగయ్య ముదిరాజ్, సురా శంకర్ ముదిరాజ్, వీరమళ్ల సైదులు ముదిరాజ్, పండుగ అశోక్ ముదిరాజ్, ఆకుల అనిల్‌ముదిరాజ్, జగన్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



# తాత్విక దృక్పథాన్ని ప్రపంచానికి అందించిన సర్వేపల్లి





ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించిన మంత్రి జగదీశ్వర్‌రెడ్డి

ప్రభాతవార్త, సూర్యాపేట : భారతీయ తాత్విక దృక్పథాన్ని ప్రపంచ దేశాలకు అందించిన మహనీయుడు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అని, ఉపాధ్యాయుడి నుండి రాష్ట్రపతిగా ఎదిగారని, తత్వవేత్తగానే సర్వేపల్లి ప్రపంచానికి ఎక్కువ పరిచయమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. గురు పూజోత్సవంలో భాగంగా కలెక్టరేట్‌లో మంగళవారం జరిగిన ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించి ప్రశంసా పత్రాలను అందజేసిన అనంతరం ఆయన మాట్లాడారు. విద్యారంగంలో వినూత్న సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. సమాజానికి దిక్సూచి ఉపాధ్యాయుడు అని, విద్యావంతులుగా తీర్చిదిద్దడంలో వారికృషి ఎనలేనిదన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యారంగంలో అనేక మార్పులు తీసుకువచ్చిందన్నారు. తెలంగాణ గురుకులాలు రోల్ మోడల్ అన్నారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ గురుకులాలను ఏర్పాటు చేసి వేలాది మంది పేద విద్యార్థులకు కార్పోరేట్ స్థాయిలో విద్యనందిస్తున్నట్లు తెలిపారు. సర్వేపల్లి ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమం ప్రారంభానికి ముందు సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపి లింగయ్యయాదవ్, కలెక్టర్ వెంకట్రావ్, జడ్పీ చైర్మన్ గుజ్జా దీపిక యుగంధర్, వైస్ చైర్మన్ గోపగాని వెంకట నారాయణగౌడ్, గ్రంధాలయ చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ అన్నపూర్ణ, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ పాల్గొన్నారు.

**ఇళ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేసిన మంత్రి :** రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలులో ముందుందని, మహిళా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని 18వ వార్డులో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఇళ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. సూర్యాపేట మండలంలో 95 మందికి, చివ్వెంల మండలంలో ఇద్దరికి ఇళ్ల స్థలాల పట్టాల ను పంపిణీ చేశారు. లబ్ధిదారులు పొందిన పట్టాలకు ప్రభుత్వం తరపున అన్ని అనుమతులు కల్పిస్తామన్నారు. బ్యాంకు రుణాలు కూడా పొందవచ్చ న్నారు. ఈ కార్యక్రమంలో ఆఈర్డవో వీరబ్రహ్మచారి, తహసీల్దార్ శ్యాం సుందర్‌రెడ్డి, రంగారావు, వార్డు కౌన్సిలర్ కమల తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా చేతి, కులవృత్తిదారులు మొదటి విడతలో 300 మందిని ఎంపిక చేయగా ఒక్కొక్కరికి లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని మంత్రి అందజేశారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఆర్థిక సహాయం అందజేత నిరంతరం కొనసాగుతు ందన్నారు. అర్హులైన వారందరికీ అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

# తవ్వారు పూడ్చుడు మరిచారు

-వీధులన్నీ గుంతలమయం -ఇబ్బందుల్లో ప్రజలు

నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 5 ప్రభాతవార్త : నేరేడుచర్ల పట్టణంలో పలుచోట్ల అభివృద్ధి పనుల పేరుతో తీసిన గుంతలు ఇంకెన్నాళ్లకు పూడ్చివేస్తారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు ప్రశ్నించారు. మంగళవారం నేరేడుచర్లలోని శ్రీసరస్వతి శిశుమందిర్ ఎదురుగా తవ్వి వదిలేసిన గుంతలను ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీనుతో కలిసి పరిశీలించిన సందర్భంగా మాట్లాడారు. గుంతలను ఎందుకు తీశారో.. ఎవరు తీశారో.. ఎవరు పూడ్చాలో.. ఎవరిని అడగాలో అర్థం కావడంలేదన్నారు. నేరేడుచర్ల పట్టణంలో ఏ వీధి చూసినా గుంతలతో నిండి ఉందని, ఫర్లాంగుల కొద్దీ గోతులు తవ్వి నెలల తరబడి వదిలేశారని, వర్షపునీటితో నిండిపోతే కొత్తగా వచ్చే వ్యక్తులకు గానీ, వాహనదారులు గానీ అక్కడ గోతి ఉన్న విషయం తెలియక అందులో పడి ప్రాణాలు పోగొట్టుకునే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో ఒక డ్రైవర్ ఆటోతో సహా గుంతలో పడి గాయాలపాలయ్యాడని, ముఖ్యంగా జాన్‌పహాడ్ రోడ్డులో డ్రైనేజీ కోసం తవ్వి రోజులు, వారాలు, నెలలు గడిచిపోతున్నా పని పూర్తికావడం లేదని కాంట్రాక్టర్‌కు చీమ కుట్టినట్లయినా లేదని విమర్శించారు. ఎవరికీ ప్రాణనష్టం జరగక ముందే సంబంధిత బాధ్యులు తక్షణమే పట్టణంలో తీసిన వివిధ రకాల గుంతలను పూడ్చి వేయాలని లేకపోతే ఉద్యమబాట పట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

# మూసీ నది ముప్పు నుండి కాపాడండి

- బ్రిడ్జిపై నుండి నదీ ప్రవాహం ..
- బారికేడ్లను ఏర్పాటు చేసి అప్రమత్తం చేసిన అధికారులు
- శాశ్వత పరిష్కారం చూపించాలని పరివాహక ప్రాంత ప్రజల ఆవేదన



భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త : మూసీ నది ముప్పు నుండి కాపాడాలని భూధాన్‌పోచంపల్లి మండలంలోని మూసీ నది పరివాహక ప్రాంత ప్రజలు రాష్ట్ర ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. గత రెండు మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి మండలంలోని జూలూరు – రుద్రవెల్లి గ్రామాల మధ్య ఉన్న మూసీ వంతెనపై నుండి ఉధృతంగా వరద నీరు ప్రవహిస్తుండడంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. వరద ప్రవాహం కారణంగా రాకపోకలతో తీవ్ర అంతరాయం ఏర్పడింది. వెంటనే స్పందించిన స్థానిక అధికారులు, పోలీసులు బారికేడ్లను ఏర్పాటు చేసి వరద పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేసి తగు సూచనలు చేశారు. ఇటీవల కాలంలో ఇటువంటి సంఘటనలు చాలా సార్లు చోటుచేసుకున్నాయని స్థానిక ప్రజలు వాపోతున్నారు. మూసీ నది ఏ సమయాన ముంచుకొస్తుందో తెలియక అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని జీవిస్తున్నామని, ఇక వర్షాకాలం సమీపించడంతో ఎడతెరుపు లేని వర్షాల కారణంగా ఏ సమయంలో ఎటువంటి పరిస్థితి నెలకొంటుందోనని బిక్కుబిక్కుమంటూ బ్రతకాల్సి వస్తుందని, కావున రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందించి శాశ్వత పరిష్కారం చూపించాలని, మూసీ నది ముప్పు నుండి కాపాడాలని మూసీ నది పరివాహక ప్రాంత ప్రజలు వేడుకుంటున్నారు. మండలంలోని జూలూరు – రుద్రవెల్లి గ్రామాల మధ్య ఉన్న బ్రిడ్జి ఎత్తును పొడిగించి రాకపోకలకు అంతరాయం కలుగకుండా చూడాలని కోరుతున్నారు. వెంటనే స్పందించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు జరగకుండా అప్రమత్తం చేసిన అధికారులకు, పోలీసులకు ధన్యవాదాలు తెలియజేశారు.

# మూసీ ప్రాజెక్టు 5గేట్లు ఎత్తి నీటి విడుదల



కేతేపల్లి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త: తక్షణ నీటి మట్టం ఇన్‌ఫ్లోలు మరియు అవుట్ ఫ్లోలు నీటిమట్టం ప్రస్తుతం 643.60 అడుగులు / 645.00 అడుగులు సామర్థ్యం (ప్రస్తుతం/స్థూల) : 4.09/ 4.46 టియంసి మొత్తం ఔట్ ఫ్లో : 3753క్యూసెక్కులు ద్వారా గేట్లు : 3235 క్యూసెక్కులు (క్రెస్ట్ గేట్ 5 సంఖ్యలు) (3,4,8,10,12) కాలువలు: 385 క్యూసెక్కులు ఎడమ కాలువ : 168 సి/ఎస్(21) కుడి కాలువ: 217 సి/ఎస్ (27) ఇన్ ఫ్లో: 1350 క్యూసెక్కులు ఎస్ఈ సూచనల మేరకు మైసీ క్రెస్ట్ గేట్ నెం. 3,4,8,10,12 పరివాహక ప్రాంతంలో ఇన్‌ఫ్లోల దృష్ట్యా 3,250 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తూ 1 అడుగు నిర్వహించబడుతున్నాయని ప్రాజెక్టు ఏఈ ఉదయ్ తెలిపారు.

# నాణ్యత భద్రత విశ్వసనీయతపై అవగాహన కార్యక్రమం




వస్తువుల కొనుగోలు విషయంలో నాణ్యతకు నిదర్శనం : జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్

ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ: భారతీయ ప్రమాణాలబ్యూరో వస్తువులు కొనుగోలు విషయంలో నాణ్యతకు నిదర్శనమని జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ అన్నారు. మంగళవారం నాడు భారతీయ ప్రమాణం బ్యూరో ప్రతినిధులు సీనియర్ డైరెక్టర్ కెవి రావు తదితరుల ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులకు నాణ్యత భద్రత విశ్వసనీయతపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ శాఖలైన ఆర్అండ్‌బి, ఆర్‌డబ్ల్యూఎస్, ఇరిగేషన్, తదితర శాఖలు ఒకే రకమైన నాణ్యత గల వస్తువులను దేశవ్యాప్తంగా వినియోగిస్తున్నందున మన జిల్లాలో కూడా అవే ప్రమాణాలు పాటించి అభివృద్ధి పనులు చేపట్టాల న్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న స్త్రీ శిశు సంక్షేమ శాఖ, ఇతర సంక్షేమ వసతిగృ హాలలో విద్యార్థులకు సౌకర్యార్థం నాణ్యత ప్రమాణాలు గల ఆహారం, ఇతర పాల ఉత్పత్తులను వినియోగించాలని సూచించారు. సంక్షేమ అభివృద్ధి పనులు విషయంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు ఇండియన్ స్టాండర్డ్స్ పై సర్క్యులర్ జారీచేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా అధికారులు నాణ్యతా ప్రమాణాల కోసం మొబైల్ యాప్ బిస్ కేర్ యాప్‌ను వినియోగించాలని ఆయన తెలిపారు. భారతీయ ప్రమాణాల బ్యూరో సీనియర్ డైరెక్టర్ కెవి.రావు మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ వస్తువులైన కంప్యూటర్స్, ప్రింటర్స్, ఏసి, కూలర్స్, ఫ్యాన్స్‌వంటి వాటి విషయంలో విధిగా ఐఎస్ఐ ప్రమాణాలు ఉన్న వాటిని కొనుగోలు చేసి కరెంటును ఆదా చేయవచ్చుని ఆయన తెలిపారు. బిల్డింగ్ మెటీరియల్ విషయంలో స్టీల్, సిమెంట్ వాడడం వల్ల నాణ్యత ప్రమాణాలు పెరగడంతో పాటు బిల్డింగ్ జీవితకాలం ఎక్కువ మొత్తం ఉంటుందని ఆయన వివరించారు. అదే విధంగా కెమికల్, ఇంజనీరింగ్, మెకానికల్, ఫుడ్, అగ్రికల్చర్, టెక్స్ టైల్స్, స్టీల్, ఎక్స్‌ట్రా వాటి విషయంలో కూడా విధిగా ఐఎస్ఐ మార్క్ ప్రమాణాలను పాటించి ప్రయోజనం పొందాలని ఆయన అధికారులకు అవగాహన కలిగించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, హేమంత్ కేశవ్‌పాటిల్, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.



# యాదాద్రీశుని సన్నిధిలో శ్రీకృష్ణాష్టమి వేడుకల తేదీలు ఖరారు



యాదగిరిగుట్ట, ప్రభాతవార్త : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో అనుబంధ ఆలయమైన శ్రీపాత లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శ్రీవైష్ణవ సాంప్రదాయం శ్రీపాంచ రాత్ర ఆగమ శాస్త్రం ప్రకారం ఈ నెల 7,8,9వ తేదీలలో శ్రీకృష్ణష్టమి కణ్ణన్ తిరునక్షత్రము ఉత్సవములు అత్యంత వైభవంగా నిర్వహించుటకు ఏర్పాట్లు ముమ్మరం చేసినట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్.గీత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణాష్టమి ఉత్సవాల్లో జరుగు ప్రత్యేక కైంకర్యాలను వివరించారు. ఈ నెల 9వ తేదీన శ్రీస్వామి వారికి ఆలయ ప్రాంగణంలో సాయంత్రం 5 గంటలకు శిఖ్యోత్సవము (ఉట్లు కొట్టుట) నిర్వహించబడునని, అదే రోజు రాత్రి శ్రీస్వామి వారి ఆలయం నందు రుక్మిణీ కళ్యాణోత్సవం నిర్వహించబడునని వివరించారు. ఈ ఉత్సవాల సందర్భంగా భక్తులచే జరిపించే ఆర్జిత సేవలైన నిత్య, శాశ్వత కళ్యాణాలు, బ్రహ్మోత్సవం, శ్రీసుదర్శన నారసింహ హోమం, భోగములు రద్దు చేయడం జరిగిందని తెలియజేశారు.